

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
సోమవారం, 27 అక్టోబర్ 2025
పేజీలు 13





# ప్రభుత్వ వేతనం.. ప్రైవేటు ఆసుపత్రిలో సేవలు!

ఓపిలోనే తమ క్లినిక్ డోన్‌కు రావాలని ఓ డాక్టరు డిమాండ్



ఖాళీగా కనిపిస్తున్న డాక్టరమ్మ కుర్చీ

గుత్తి, మేజర్ న్యూస్

- సమయపాలన పాటించని వైద్యులు
- రోగుల పట్ల వైద్యుల నిర్లక్ష్యం
- బయోమెట్రిక్ వేసి ప్రైవేటు ఆసుపత్రి కి వెళ్తున్న వైనం
- కమీషన్ కోసం చేప్పిన చోటే స్కానింగ్ చేయించుకోవాలి
- డాక్టరమ్మ తీరుతో గర్భవతులకు ఇబ్బందులు
- కాసులకు కక్కుర్తి పడుతున్న ప్రభుత్వ వైద్యులు
- ప్రభుత్వ ఆసుపత్రికి రావలాంటే బెంబేలెత్తున్న రోగులు
- అధికారుల పర్యవేక్షణ లోపం

బడుగు బలహీన వర్గాల పేద మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం వైద్యులకు లక్షల రూపాయలు వేతనాలు అందిస్తున్నది వాటిని తీసుకుంటున్న వైద్యులు ప్రభుత్వం రంగంలో వైద్యంను మెరుగుపరచాల్సిన ప్రభుత్వ వైద్యులై జీతాలు సరిపోవని కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ అసుపత్రి సమయంలో విధులు నిర్వహించకుండా ప్రవేటు అసుపత్రిలో పని చేస్తూ ఏమాత్రం మానవత్వం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులతో నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వ అసుపత్రి సమయంలో విధులు నిర్వహించాల్సిన కొందరు డాక్టర్లు స్థానిక మాతృశ్రీ ప్రవేటు అసుపత్రిలో పనిచేస్తున్నాట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయం పై ఆధికారులు ఆడిగినా వాటిని పెడచేవిన పడేసి ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. 02


గుత్తి కమ్యూనిటి వైద్యాశాల లో పనిచేస్తున్న కొందరు వైద్యులు తీరు అత్యంత దౌర్భాగ్యంగా కొనసాగుతోంది. ప్రభుత్వం అందింస్తున్న లక్షల జీతాలు తీసుకుంటు ప్రైవేటు ఆసుపత్రిలో డయాగ్నిస్టిక్ సెంటర్ లో వస్తున్న కమీషన్ లకు కక్కుర్తి పడి ప్రభుత్వ ఆసుపత్రి కి వస్తున్న రోగులకు చికిత్స చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. వారు చెప్పిన దగ్గరే వైద్య పరిక్షలు చేయించుకోవాలి లేదంటే చికిత్స కాదు కదా కనీసం నాడీకూడ పట్టుకోని దుస్థితి ఏర్పడింది. దీంతో చికిత్స కోసం ప్రభుత్వ అసుపత్రికి రావలాంటే రోగులు భయబ్రాంతులకు గురై ప్రైవేటు ఆసుపత్రులకు వేళ్తున్నారు.



## ప్రహరీ లేక అవస్థలు..

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీగోడలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు గతంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా హైవే రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ఉన్న కాంపౌండ్ ను కాంపౌండ్ ను తొలగించడం జరిగింది ఆ హైవే కాస్త గ్రామానికి వెలుపల వెళ్లడం జరిగింది ఆ తర్వాత ఇప్పటివరకు కాంపౌండ్ లేక ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా లేపాక్షి అంటే పర్యాటక కేంద్రం లేపాక్షి పర్యటనకు వచ్చిన వాహనదారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చెట్లు కింద వాహనాల నిలబెడుతూ ఆలయ పర్యటనకు వెళ్తున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు మాత్రం ఆసుపత్రి వెలుగుల నిలబెట్టి నడుచుకుని వెళ్తున్నారు ఈ లేపాక్షి ఆలయాన పర్యటనకు వచ్చిన పర్యాటకులు దాదాపు నాలుగైదు గంటల సమయం పడుతుంది అప్పటివరకు వాహనాలు ఆరోగ్య కేంద్రంలో నిలబెట్టి ఉంటే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మండల పరిషత్ నిధుల నుండి దాదాపు 8 లక్షల రూపాయలు కేటాయించారు అయినప్పటికీ ఇప్పటివరకు అధికారులు కానీ, నాయకులు గాని కాంపౌండ్ నిర్మాణం పై పట్టించుకోలేదు ఇప్పటికైనా మండల స్థాయి నాయకులు, అధికారులు దృష్టి సారించి కాంపౌండ్ నిర్మాణం కొరకు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది, గతంలో

మిగతా 2లో




# అనంతపురం మైనింగ్ అధికారి అవినీతి దందా!

నెల నెలా 10 లక్షల రూపాయలు!!

పర్మిషన్లు లేకపోయినా అనధికారిక క్వారీలతో లాబీయింగ్ చేసుకొని, మామూళ్లు వసూలు చేస్తున్న జిల్లా అధికారి!!

మైనింగ్ అధికారి అవినీతిపై జిల్లా అధికారుల మౌనం ఎందుకు??

- "మట్టి కంటే మామూలు విలువైంది!"
- ప్రజా సంపదపై క్వారీ మాఫియాల దందా!!
- "అనుమతి లేకపోయినా తవ్వకాలు నిరంతరం!"
- అధికారులు మౌనంగా, ప్రకృతి విలవిల్లాడుతోంది!!
- "ప్రజా ఆస్తి ప్రైవేటు జేబుల్లోకి!"
- క్వారీ వ్యాపారంలో పారదర్శకత ఎక్కడ?
- "మామూలు మత్తులో మైన్స్ శాఖ?"
- జిల్లాలో పెరుగుతున్న అక్రమ తవ్వకాలు
- "భూమి బంగారు కాదు, బాధ!" మట్టి దందాలతో పర్యావరణానికి నష్టం!!
- అనధికారిక క్వారీల దందా, ప్రజా సంపదపై పంజా!!

03



## చెత్త కుప్పను తలపిస్తున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

- పర్యవేక్షించని అధికారులు
- చోద్యం చూస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ఎమ్ఓ అడ్మినిస్ట్రేటర్ల
- కొత్త కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన అధికార యంత్రాంగం
- నివేదికను మాత్రం 100%

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ వ్యవహారం అత్యంత దౌర్భాగ్యంగా కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటిస్తున్న కనీస బాధ్యత కూడా లేకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సూపరింటెండెంట్, ఆర్ఎంఓ అడ్మినిస్ట్రేటర్ లు తమ ప్రధాన బాధ్యతను పూర్తిగా విస్మరించి నూతనంగా కాంట్రాక్టర్ కు అడుగులకు మడుగులు ఒత్తుతో ఆసుపత్రిని పూర్తిగా బ్రష్టు పట్టించారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి

మిగతా 3లో

## మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కనీసం మద్దతు ధర లేక.. పెట్టిన పెట్టుబడులు రాక తీవ్రంగా నష్టపోతున్న మొక్కజొన్న పండించిన రైతులకు... కింట్వాలుకు రూ.2,500 మద్దతు ధర ప్రకటించి.. ప్రభుత్వమే సచివాలయాలు ద్వారా కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి .మల్లికార్జున, డి. చెన్నప్ప యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొక్కజొన్న పంట విరివిగా రైతులు సాగు చేశారని, అయితే గిట్టుబాటు ధర పతనం కావడంతో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని, కనీసం పెట్టుబడులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎకరాకు రూ.30 వేలు అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారని, కనీసం వడ్డీలు కూడా కట్టుకోలేకపోతున్నారని, కనీసం మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. పత్తి క్వింటా ధరను 10వేల రూపాయలతో కొనుగోలు చేయాలని, రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలన్నీ ప్రభుత్వమే రైతు సేవా కేంద్రముల ద్వారా గిట్టుబాటు ధర అందించి కొనుగోలు చేయాలని, రబిలో పుప్పు శనగ విత్తనాలు సబ్సిడీతో అందించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రహరీ లేక అవస్థలు..

▸▸ మొదటి పేజీ తరువాయి



కూడా స్థానిక డాక్టర్లు ఈ విషయమై పై స్థాయి అధికారులకు తెలిపినట్లు సమస్యను తెలిపినట్లు చెబుతున్నారు అయినప్పటికీ ఇప్పటివరకు అధికారుల స్పందించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు, ఫోర్ వీలర్ యజమానులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా వాహనాలు అడ్డంగా నిలబెడుతున్నారని వాపోతున్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిజవల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుదు అఖిల్ కు ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనసన్మాన కార్యక్రమం జరిగింది. 2025 డీఎస్సీలో అఖిల్ ఉద్యోగం సంపాదించాడు. 2025 డిఎస్సీ లో ఉద్యోగం సాధించిన వాల్మీకులు అందరికీ జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు చేతులు మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అఖిల్ ను కూడా ఘనంగా సన్మానించారు. నిజవల్లి గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అఖిల్ కు అభినందనలు తెలిపారు.

## బీటిపి డ్యామ్ నీళ్లు వదలడంతో మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి - తహసిల్దార్ అనిల్ కుమార్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బీటీపీ డ్యాం నుండి నీరు వదలడంతో నీటి ప్రవాహము ప్రభావం ఉన్నటువంటి బెలుగుప్ప మండల గ్రామాలు అలాగే ఎన్ గుండ్లపల్లి వద్ద ఉన్నటువంటి వేదవతి నదిలోకి బిటిపి నీళ్ల రావడంతో నదిలోకి ఏలాంటి వాహనాలు ప్రజలు వెళ్లకుండా దారులన్నిటిని గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ రెవెన్యూ సహాయకులు మార్గమును బంద్ చేయడం జరిగిందని కావున గుండ్లపల్లి గ్రామ ప్రజలు సమీపంలో ఉన్న వేదవతి నది దగ్గరకు వెళ్లకుండా ఉండాలని తహసిల్దార్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** సూగేపల్లి రేవన్న గౌడ్ నివాసంలో నూతన వధూవరులను రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు కాపు భారతి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వివాహ కానుకను కాపు దంపతులు నూతన వధూవరులకు అందజేశారు.

# ప్రభుత్వ వేతనం.. ప్రైవేటు ఆసుపత్రిలో సేవలు

▸▸ మొదటి పేజీ తరువాయి



వైద్యులు వెంకటరమణపై సూపరింటెండెంట్ కు ఫిర్యాదు (ఫైల్ ఫోటో)

**సమయపాలన పాటించని వైద్యులు :** ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ఉదయం 9గంటల సాయంత్రం 4వరకు అందుబాటులో ఉండి రోగులకు వైద్యం చేయాలి. అలాంటిది కొందరు వైద్యులు మాత్రం ఎప్పుడూ వస్తారో ఎప్పుడు వెళ్తారో అంతుచిక్కని పరిస్థితిలలో రోగులు ఉన్నారు. చికిత్స చేయించుకోవాలాంటే గంటలతరబడి వేసిఉండాల్సిందే. అసుపత్రి సమయం లో ఎక్కవ సమయం ప్రవేటు అసుపత్రిలో చికిత్సలు చేస్తున్నాట్లు అరోపణలు.

**వెస్టా డయాగ్నిస్టిక్ సెంటర్ కే విళ్లాలి...డాక్టరమ్మ హుకుం :** అనంతపురంలోని సాయినగర్ లో ఉన్న వెస్టా డయాగ్నిస్టిక్ సెంటర్ లోనే గర్భవతులు వైద్యపరిక్షలు చేయించుకుంటేనే వైద్యం చేస్తానని డాక్టర్ పవిత్ర హుకుం జారీ చేస్తుందని కొందరు గర్భవతులు అరోపిస్తున్నారు. ప్రతి శుక్రవారం వైద్య పరిక్షల కోసం గర్భవతులు గుత్తి కమ్యూనిటి వైద్యాశాల కు వస్తారు. గర్భవతులను డాక్టరు పవిత్ర పరిక్షలు చేసి స్కానింగ్. రక్త పరిక్షలకోసం జిల్లా ప్రభుత్వ అసుపత్రికి రెఫర్ చేయాలి అలాకాకుండా కమీషన్ కోసం అనంతపురం లోని వెస్టా డయాగ్నిస్టిక్ సెంటర్ కు రెఫర్ చేస్తుందని అక్కడ తప్ప మరోక సెంటర్ లో పరిక్షలు చేయించుకోని వస్తే వైద్యం చేయడం లేదని అరోపిస్తున్నారు. డాక్టర్ కు చేప్పలేక వెస్టా డయాగ్నిస్టిక్ సెంటర్ లో పరిక్షలకోసం వేలకు వేలు కట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గర్భవతులు వాపోతున్నారు. అంతేకాకుండా ప్రతి శుక్రవారం డాక్టరు కోసం గర్భవతులు గంటలు తరబడి ఉండాల్సివస్తుందన్నారు.

**ఓపిలో బప్పందం.. మరో డాక్టర్ తీరు :** ప్రభుత్వ కమ్యూనిటి వైద్యాశాలకు వచ్చిన రోగలను వైద్యులు వెంకటరమణ ఓపిలోనే డోన్ పట్టణంలో మా క్లినిక్ ఉంది అక్కడికి రండి వైద్యం చేస్తానాని బప్పందం చేసుకుంటున్నట్లు బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా వైద్యడు ప్రభుత్వ అసుపత్రికి



డాక్టరమ్మ కోసం వేచివున్న గర్భవతులు

గాయపడిన వారిని అనారోగ్యంతో వచ్చిన రోగులు ఎటువంటి పరిస్థితిలో చికిత్స చేయరంటా, డూటిలో సమయంలో చికిత్స కోసం వచ్చిన ప్రాణం పోతున్న గంటల తరపడి ఉన్న సార్ మాత్రం చికిత్స చేయాడుఎవరైనా గట్టిగా అడిగితే వస్తాం లే, చూస్తాంలే ఉండలేరా, ఇది అయన సమాదానం. గతంలో ఏ ఎస్ఐ తన భార్యకి అరోగ్యం బాగలేక చికిత్స కోసం వస్తే గంట అయినా చికిత్స చేయలేదని అయన పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయడిన వ్యక్తి చికిత్స చేయమాని బందువులు అడిగితే వస్తాంలే చూస్తాంలే అని సంబందలేని సమాదానం చేప్పి ఎంతసేపు రాకపోతే చివరికి సూపరింటెండెంట్ మరో మహిళ డాక్టర్ కలసి వైద్యం చేశారు. దాంతో బందువులు డాక్టర్ వెంకటరమణ పై చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేసిన సంఘటనలు ఉన్నాయి. కేవలం సోంత క్లినిక్ వస్తేనే వైద్యం చేస్తారంటా. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు అసుపత్రి జరుగుతున్న ఇటువంటి గమనించి సంబందిత డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలన్నారు.



సూపరింటెండెంట్ డాక్టర్ యల్లప్ప

**రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటాం - సూపరింటెండెంట్ యల్లప్ప :** ప్రభుత్వ అసుపత్రిలో పనిచేస్తు ప్రభుత్వ జీతాలు తీసుకుంటు ప్రభుత్వ అసుపత్రికి వచ్చిన రోగులపై నిర్లక్ష్యం చేస్తే అటువంటి వైద్యులపై చర్తలు తీసుకుంటామని అసుపత్రి సూపరింటెండెంట్ యల్లప్ప ప్రకటన లో తేలిపారు. అంతేకాకుండా సక్రమంగా విధులకు హజరుకాకుండా సమయపాలన పాటించని ముగ్గురు వైద్యుల కు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. అంతేకాకుండా గర్భవతులు వైద్యపరీక్షల కోసం జిల్లా ప్రభుత్వ అసుపత్రికి రెఫర్ చేయాలికానీ ప్రవేటు డయాగ్నిస్టిక్ సెంటర్ కు వేళ్లాలని డిమాండ్ చేయకూడదన్నారు. కొందరు వైద్యుల నిర్లక్ష్యం గురించి మా దృష్టికి వచ్చిందని త్వరలోనే జిల్లా ఉన్నతాధికారులకు పంపి చర్యలు తీసుకుంటామన్నారు.

## వాల్మీకుల కుటుంబాల్లో వెలుగులు రావాలంటే చదువు ఒక్కటే మార్గం

**వాల్మీకి విగ్రహానికి రూ.10వేలు ఆర్ధిక సాయం**

**జిల్లా వాల్మీకి జేఏసి చైర్మన్ డీఎన్ మూర్తి**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో వ్యాసనాలకు బానిసలవుతూ జీవితాలను అంధకారంలోకి నెట్టుకోవద్దని జిల్లా వాల్మీకి జేఏసి చైర్మన్ డీఎన్ మూర్తి అన్నారు. ఆదివారం కళ్యాణదుర్గం మండలం తూర్పు కోడిపల్లి గ్రామంలో వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు, రామాంజినేయులు, టైలర్ చంద్రలతో కలిసి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి కుటుంబాల్లో వెలుగులు రావాలంటే చదువు ఒక్కటే మార్గం అని అన్నారు. ప్రతి వాల్మీకి కుటుంబంలో ఒక విద్యా వంతుడు తయారవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి తనవంతుగా రూ.10వేల ఆర్ధిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ధర్మతేజ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శెట్టూరు మండలం అయ్యగార్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ మద్దిపాట్ల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం పట్టణం శ్రీ శ్రీనివాస కల్యాణమటపంలో జరిగిన ఆయన కుమారుడు కీర్తిప్రసాద్ వెడ్స్ ప్రణతి ల వివాహ రిసెప్షన్ కు టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డివారి నాగరాజు నివాసానికి విచ్చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీ లోని జిల్లా పాస్టర్ వెల్ఫేర్అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు నూతన గృహానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రికి పాస్టర్ రెడ్డి వారి నాగరాజు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ , అజె ష్ యాదవ్, గాండ్ల సంఘం నాయకురాలు లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాల పై అవగాహన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జాతీయ సేవ పథకంలో భాగంగా స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల వాలంటీర్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు యూనిట్ 1 జాతీయ సమైక్య శిబిరాన్ని ఆలమూరు గ్రామ సర్పంచ్ జి.సౌమ్య ఆధ్వర్యంలో ఐదవ రోజు ఆదివారం ప్రకృతి వైపరిత్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాలివానలు,కరెంట్ షాక్,పిడుగులు, అగ్నిమాపక ప్రమాదాలు ఇలాంటివి వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్. ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు , టి.సుదర్శన్ రెడ్డి వాలంటీర్లు,కృతిక,నవిత,గౌతమి,గీతాంజలి, షర్మిల, మల్లీశ్వరి నవ్య, ప్రవీణ్, ప్రకాష్,నరేష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురం మైనింగ్ అధికారి అవినీతి దందా!!

**అనంతపురం ఏపీ క్రైమ్ బ్యూరో** : అనంతపురం జిల్లాలో మైనింగ్ కార్యకలాపాలపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 250కి పైగా క్వారీలు పనిచేస్తున్నట్లు సమాచారం. వాటిలో కొన్ని క్వారీలు చట్టబద్ధ అనుమతులతో, మరికొన్ని అనధికారికంగా పనిచేస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెలిపడిన వివరాల ప్రకారం, పలు ప్రాంతాల్లో గొంది రెడ్డిపల్లి, కృష్ణం రెడ్డి పల్లి, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, ఆత్మకూరు, వడ్డిపల్లి, చట్టబద్ధత లేకుండా ఇసుక, రాయి, మట్టి తవ్వకాలు జరుగుతు న్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రజల వాదన ప్రకారం, ఇలాంటి క్వారీల వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతోందని, రోడ్లు దెబ్బతింటున్నాయని, భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పరిశీలన అవసరం!!** ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై మైనింగ్ శాఖ, విజిలెన్స్, కలెక్టరేట్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజాభిప్రాయం, వ్యక్తమవుతోంది. పర్మిషన్ ఉన్న, లేని క్వారీల వివరాలు, లైసెన్సు గడువులు, ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములు వంటి అంశాలపై పారదర్శక సమీక్ష అవసరం ఉంది. ఎన్ని క్వారీలు నిజంగా చట్టబద్ధంగా నడుస్తున్నాయి? పర్యావరణ అనుమతులు ఉన్నాయా? ఆదాయం ప్రభుత్వ ఖాతాలోకి చేరుతోందా?

**సామాజిక స్పృహతో చర్యలు కావాలి:** ఇసుక, రాయి, మట్టి వంటి ప్రకృతి వనరులు ప్రజా ఆస్తి. అవి కొంతమంది లాభం కోసం దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థ కఠినంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

మైన్స్ శాఖలో మామూలు మత్తు! అనంతపురం మైనింగ్ అధికారి అవినీతి దందా వెలుగులోకి!! అనధికారిక క్వారీ లతో నెల నెలా 10 లక్షల రూపాయల వసూళ్లు! "ప్రజా సంపద ప్రైవేటు జేబుల్లోకి" ప్రజల ఆవేదన!!

జిల్లా మైనింగ్ శాఖలో అవినీతి మామూలు మత్తుగా మారిందన్న ఆరోపణలు గాలిలో వినిపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో చట్టబద్ధ అనుమతులు లేకుండా క్వారీల పేరుతో మట్టి, రాయి, ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈ దందాకు జిల్లా మైనింగ్ అధికారి సైతం పాలుపంచుకుంటున్నారన్న గుసగుసలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతున్నాయి. ప్రజల వాదన ప్రకారం, "అనుమతి లేని క్వారీల నుంచి నెలకు 10 లక్షల రూపాయల మామూలు వసూళ్లు జరుగుతున్నాయి". ఈ మొత్తాలు అధికారుల వ్యక్తిగత ఖాతాలకు చేరుతున్నాయన్న ఆరోపణలు సీరియస్ చర్చనీయాంశమయ్యాయి.

**క్వారీల మాఫియా, మట్టి కంటే మామూలు విలువైనదా?**

గొంది రెడ్డిపల్లి, కృష్ణం రెడ్డి పల్లి, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, ఆత్మకూరు, వడ్డిపల్లి ప్రాంతాల్లో పలు క్వారీలు అనుమతి లేకుండానే పనిచేస్తున్నాయన్న విషయం స్థానికుల పక్షాన ధృవీకరించబడింది. 250కి పైగా క్వారీలు జిల్లాలో యాక్టివ్‌గా ఉన్నట్లు సమాచారం. వాటిలో చాలా భాగం పర్మిషన్ లేనివేనన్న అభిప్రాయం. "రాత్రి పూట లారీలు లారీలు రాయి, మట్టి తీసుకెళ్తున్నాయి. అధికారులకు సమాచారం ఉన్నా చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. పర్యావరణం దెబ్బతింటోంది, రోడ్లు పాడవుతున్నాయి, భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి" అని గ్రామీణ ప్రాంతం వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**పరిశీలన అవసరం, పారదర్శకత ఎక్కడ??**

ఫిర్యాదులు పెరుగుతున్నప్పటికీ, మైనింగ్ శాఖ అధికారులు, జిల్లా కలెక్టరేట్, విజిలెన్స్ విభాగం ఇప్పటివరకు గణనీయమైన చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజాభిప్రాయం ప్రకారం, ప్రతీ క్వారీ లైసెన్స్, పర్యావరణ అనుమతి, ఆదాయ రికార్డులు పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి. ప్రభుత్వం పొందాల్సిన ఆదాయం నిజంగా ప్రభుత్వ ఖాతాలోకి చేరుతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**సామాజిక స్పృహతో చర్యలు కావాలి!!** ప్రకృతి వనరులు ప్రజల ఆస్తి. వాటి దుర్వినియోగం భవిష్యత్ తరాలకు ప్రమాదం అని పర్యావరణ కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

## పెన్నోబిలం రిజర్వాయర్ నుండి నీటి విడుదల



**కూడేరు మేజర్ న్యూస్** : పెన్నోబిలం రిజర్వాయర్ నుండి ఆదివారం 5,6వ గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలినట్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజర్వాయర్ పూర్తి సమర్థం 11.1000 టీఎంసీలు ఉన్నట్లు. లింకు ఛానల్ ద్వారా 150 క్యూసెక్కులు, హంద్రీనీవా ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తం 550 క్యూసెక్కులు నీరు చేరుతుండగా, కుడి కాల్వ ద్వారా 35 క్యూసెక్కులు, వృధా నీరు 25 క్యూసెక్కులు, విద్యుత్తు,105 క్యూసెక్కులు, త్రాగునీరు ద్వారా మొత్తం 55, క్యూసెక్కులు,స్పీల్ వే కింద 200 క్యూసెక్కులు, మొత్తం కలిపి 420 క్యూసెక్కులు బయటికి వెళ్తుండగా, ఆదివారం 4, 6 గేట్లు ఎత్తి 420 క్యూసెక్కుల నీటిని బయటికి వదిలినట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ముత్యాలప్ప, గంగమ్మ రేణుక, లక్ష్మీదేవి, రేణుక తదితరులు పాల్గొన్నారు



## ప్రజా ఉద్యమం పోస్టర్లు ఆవిష్కరణ

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్** : హిందూపురం నియోజకవర్గంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ సీపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు స్థానిక వైసిపి కార్యాలయంలో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికమ్మ ప్రజా ఉద్యమం పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ దీపిక మ్మ మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్య వైద్యం దూరం చేయాలని చూస్తున్నారని ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి ఎంతో ఇష్టంగా ఉన్నారని మీరు చేసే ఈ ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అని అన్నారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనీ ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అనుబంధ విభాగాల నాయకులు, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, టౌన్ ప్రెసిడెంట్, మండల కన్వీనర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కమిటీ సభ్యులు, వివిధ శాఖల మాజీ చైర్మన్ లు, మాజీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, మాజీ సచివాలయ కన్వీనర్లు, మాజీ గృహ సారథులు, విద్యార్థి మరియు యూత్ విభాగం నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం నాయకులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త కుప్పను తలపిస్తున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

▸▸ మొదటి పేజీ తరువాయి

వచ్చే రోగులకు వైద్యం అందుతుందో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక్కడి నుంచి వెళ్లే వారికి మాత్రం రోగాలు మాత్రం తప్పకుండా వస్తాయంటూ విమర్శిస్తున్నారు. ఆయా వార్డులలో కనీస పారిశుద్ధ్య పనులను కూడా చేపట్టకుండా కేవలం తూతూ మంత్రంగా వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల నూతన శానిటేషన్ కాంట్రాక్టర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన శానిటేషన్ విధానాలు మరిచిపోయి పూర్తిగా ఆదాయమే వనరుగా తన విధానాలను రూపొందించు కుంటున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకునేందుకు భారీ మొత్తంలో వారికి ముడుపులు అందించారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో వారు పారిశుద్ధ్యం పై కన్నెత్తి కూడా చూడకుండా తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై వారి వాట వారికి ప్రతి నెల చేరుతున్న నేపథ్యంలో వారు కనీసం చర్యలు తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్య వ్యవహారం తీవ్రరూపం దాల్చుతోంది.. ప్రధానంగా గైనిక్ వార్డు పీడియాట్రిక్ వార్డు తో పాటు ఇతర పరిసర ప్రాంతాలలో పరిస్థితి గబ్బు గబ్బుగా జరుగుతుంది.

## వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని తూర్పుకోడిపల్లి గ్రామంలో ఆదివారం మహర్షి వాల్మీకి విగ్రహం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, రూరల్ కన్వీనర్ గోళ్ళ సూర్యనారాయణలు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న విషయాలను ఆ కాలంలోనే రామాయణ గ్రంథ రచన ద్వారా సమాజానికి తెలియజేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో దాదాపుగా అత్యధిక సంఖ్యలో మన వాల్మీకులు ఉన్నారు. వాల్మీకి కులస్తులు నీతికి నిజాయితీకి నిదర్శనమని, రాజకీయ నాయకుల తమ స్వార్థం కోసం ఓటు బ్యాంకుగా వాడుకుని, మన అందరి చిరకాల వాంఛ ఎస్టీ సాధన నీరుకారుస్తున్నారని, భవిష్యత్తులో రాజకీయ నాయకుల మాయమాటల్లో పడి మోసపోకుండా ఉండాలని, ప్రస్తుత కాలంలో వాల్మీకులు అన్ని రంగాల అభివృద్ధి చెందాలంటే తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయ బొమ్మన్న, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, చాపిరి చంద్ర, కౌన్సిలర్ లక్ష్మన్న, రామిరెడ్డి, దుర్గాప్రసాద్, పృధ్వీరాజ్ పృధ్వీరాజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**శింగనమల,మేజర్ న్యూస్** : శింగనమల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ పాఠశాలలో 1987–1988 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు 38 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పటి ఉపాధ్యాయులుగా పనిచేసిన మనోహరి దేవి,నాదేవ్, సుబ్బారెడ్డి, పెద్దయ్య, బాలకృష్ణ హజరయ్యారు. ఈ సందర్భంగా వారిని శ్రీ ఆత్మా రామాలయం నుండి పూర్వపు విద్యార్థులు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం సరస్వతి తల్లి విగ్రహానికి పూజ నిర్వహించి సభను ప్రారంభించారు. పూర్వపు విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆనాటి తమ తీపి జ్ఞాపకాలను మరోసారి పూర్వపు విద్యార్థులు గుర్తు చేసుకుని సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బంగి ఓబుళపతికి గౌరవ డాక్టరేట్ ప్రదానం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : సామాజిక రంగంలో విశేష సేవలు అందించిన అనంతపురం జిల్లాకు చెందిన బంగి ఓబుళపతికి ఈనెల 25న తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ లో ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అంతర్జాతీయ సదస్సులో గౌరవ డాక్టరేట్ ను, ఎక్సలెంట్ అచీవ్మెంట్ అవార్డులను యూనివర్సిటీ ఆచార్యులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బంగి ఓబులపతి మాట్లాడుతూ గౌరవ్ డాక్టరేట్, అవార్డులు రావడంతో మరింత బాధ్యత పెరిగిందని, మున్ముందు మరింత అంకితభావం, సమాజ సేవలో చురుగ్గా సేవలందిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## జూదరుల అరెస్ట్

**రూ. 14500 నగదు స్వాధీనం : ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**




**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్** : మండలంలోని హొసగుద్దం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 14500 నగదు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు... ఈ దాడులలో పోలీసులు కృష్ణారెడ్డి, నాగరాజు, మల్లికార్జున, రామాంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

**ప్రమాద బాధిత కుటుంబానికి రూ.35,000లు ఆర్థిక సాయం అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్** : రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్. వివరాల్లోకి వెళ్తే... కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామానికి చెందిన ఎన్ రమేష్ కు మూడు రోజుల క్రితం బైక్ ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం ప్రస్తుతం బెంగళూరు లోని సెయింట్ జాన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని చాపిరి గ్రామస్తులు ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ దృష్టికి తీసుకొచ్చారు. రోడ్డు ప్రమాద బాధితుడు ఎన్ రమేష్ దినసరి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవారని, ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రమేష్ ప్రమాదానికి గురి కావడంతో బాధిత కుటుంబ పరిస్థితి చాలా ఇబ్బందికరంగా మారిందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.35000లు చెక్ ను అందించారు. ఆపదలో ఆపన్న హస్తం అందించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తిప్పేస్వామి, లక్ష్మన్న, చిరంజీవి, చాపిరి గ్రామస్తులు హెచ్ శ్రీరాములు, మూర్తి, నీలకంఠ, ఎర్రిస్వామి, కొల్లప్ప, హనుమంతు, నాగరాజు, రామాంజినేయులు, గంగన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# తల్లికి వందనంకే ఎసరు..!


## అనుమతులు లేని పాఠశాల వెనుక ఎవరెవరున్నారు..?

కళ్యాణదుర్గంలో కోచింగ్ సెంటర్ పేరిట అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాల వెనక ఎవరెవరు ఉన్నారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గొంచిరెడ్డిపల్లి ఎంపీ యూపీ పాఠశాలలో బోగస్ ఎన్రోల్మెంట్ జరిగిందంటే కేవలం అది ఆ ఒక్క ఉపాధ్యాయుడు ద్వారానే జరిగిందా..? దొంగ హాజరు వేసే విషయం ఇతర ఉపాధ్యాయులకు తెలియదా.. తెలిస్తే ఇంతకాలం ఎందుకు గోప్యత పాటిం చారు.. ఇంకా ఎవరెవరు ఈ ఎడ్యుకే షనల్ క్రైమ్ లో ప్రత్యక్ష, పరోక్ష పాత్ర పోషించారో ఆధారపూరిత వివరాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

తననెవ్వరూ.. ఏమి చేయలేరన్న ఆ ఉపాధ్యాయుడి బరితెగింపు కూటమి ప్రభుత్వానికి కలిగితురాయిగా మారిన తల్లికి వందనం పథకానికే ఎసరు పెట్టేలా చేసింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే.. అత్యాశతో కొందరిని కలుపుకొని ప్రైవేట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసిన బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి ఎంపీ యూపీ పాఠశాల ఉపాధ్యాయుడు పాఠశాల సమయంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు అక్కడ తర్ఫీదు ఇప్పిస్తున్నాడు. అంతేకాదు సుమ విద్యావ్యవస్థలో ఎడ్యుకేషనల్ క్రైమ్ కి

మంత్రి లోకేష్ శాఖ అంటే అంత అలుసా..
హాజరు కొనడం.. అమ్మడం పక్కా ఎడ్యుకేషనల్ క్రైమ్...
అనుమతులు లేని పాఠశాల వెనుక ఎవరెవరు ఉన్నారు..
జిల్లా విద్యాశాఖ అధికారులూ.. చోద్యం చూస్తారా చర్యలు తీసుకుంటారా..?




తెరతీస్తూ.. హాజరు ప్రైవేట్ పాఠశాలల ద్వారా కొనడం.. ప్రభుత్వ పాఠశాలల ద్వారా అమ్మడం రెండూ చేస్తూ అడ్డంగా బుక్ అయిపోయాడు. గొంచిరెడ్డిపల్లి పాఠశాలలో కళ్యాణదుర్గంలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్ కు చెందిన 20 మంది విద్యార్థుల పేర్లు నమోదు చేయడం గమనార్హం.

### మంత్రి లోకేష్ శాఖ అంటే అంత అలుసా..?

కూటమి ప్రభుత్వ ఏర్పాటు లో క్రియాశీలక భూమిక పోషించిన యువనేత లోకేష్ ఎంతో ఏరి కోరి విద్యాశాఖను ఎంచుకున్నారు. విప్లవాత్మక మార్పులతో విద్యాశాఖను ఎంతో బలోపేతం చేయాలన్న లోకేష్ సంకల్పం ఇలాంటి కొందరి ప్రభుత్వ ఉపాధ్యాయుల నిర్వాకం వల్ల నీరుగారి పోతోంది. కూటమి ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు తీసుకొచ్చిన తల్లికి వందనం పథకానికి హాజరు ను ప్రామాణికం చేశారు. అయితే.. తనను ఎవ్వరు ఏమి చేయలేరన్న ఆ ఉపాధ్యాయుడి అహం ఇప్పుడు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఉదాసీ నత, నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. మంత్రి నారా లోకేష్ సొంత శాఖ అంటే విద్యాశాఖ అధికారులకు అంత అలుసా.. అన్న ప్రశ్నకు ఈ ఉపాధ్యాయుడిపై తీసుకొనే చర్యలే సమాధానం చెప్పాలి.

---

# వాల్మీకి మహర్షి జయంతి జరుపుకోవడం నా అదృష్టం

## ఎమ్మెల్యే సురేంద్రబాబు



విద్యార్థులకు చదువుకు అండగా నిలిచిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

ఆర్ అండ్ బి రోడ్లను వెడల్పు చేస్తాం... ప్రతి ఒక్కరు సహకరించాలి - ఎమ్మెల్యే

కబ్జాలకు అక్రమాలకు మా పార్టీలో తావు లేవు... అభివృద్ధికి అడ్డు వస్తే సహించం

రోడ్లు విస్తరణకు స్థలం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు - ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్** : రామాయణ రచయిత, వాల్మీకి కులస్తుల ఆరాధ దైవం, ప్రజలకు దిక్కు సూచిక అయినటువంటి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ప్రజల మధ్య జరుపుకోవడం నా పూర్వ జీత పుణ్యమని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. రూరల్ పరిధిలోని తూర్పు కోడి పల్లి గ్రామంలో వాల్మీకి విగ్రహ ఆవిష్కరణలు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రజల మధ్యలో వాల్మీకి మహర్షి జయంతి జరుపుకోవడం నా అదృష్టం అన్నారు, పట్టణంలోని కంబదూరు తదితర ఆర్ అండ్ బి రోడ్లను వెడల్పు చేస్తామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన అన్నారు. నియోజకవర్గ%శీ% అభివృద్ధికి పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా, దౌర్జన్యాలు భూ కబ్జాలకు పాల్పడి అభివృద్ధి చేయకుండా, ఆర్భాటాలకే పరిమితమైందని ఆయన మండిపడ్డారు. కళ్యాణదుర్గాన్ని పంచాయతీగా నిర్ణయించిన రోజే, రోడ్డు 30మీటర్లు వెడల్పుతో వదలాలని అప్పుడున్న ప్రజాప్రతినిధులు నిర్ణయించినప్పటికీ, కబ్జాదారులు రోడ్లకు ఇరువైపులా ఆక్రమించుకున్నారన్నారు. పట్టణంలోని టీ సర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు చాలామంది స్వచ్ఛందంగా అభివృద్ధికి సహకరిస్తున్నారని, వారి సొంత స్థలాలు ఇచ్చి పట్టణ అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. నియోజకవర్గ మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుండి ఇంతవరకు ఒక్క రోడ్డు కూడా వేయలేదు అన్నారు. 2014 టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లు విస్తరణ చేపట్టామని ఆయన అన్నారు. పట్టణంలో సుందరీకారంగా వాల్మీకి సర్కిల్ తీర్చిదిద్దామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి చేయకుండా, మా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక, తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఎమ్మెల్యే మండిపడ్డారు. అనంతరం తూర్పు కోడి పల్లి గ్రామానికి చెందిన తలారి వనజ, తలారి హర్ష ఈ విద్యార్థులకు తండ్రి చనిపోవడంతో వారి కి చదువుకోవడానికి భరోసా కల్పించారు. అనంతరం 15000 రూపాయలు విద్యార్థులకు అందజేసి మీ చదువులకు నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే సురేంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వై పి రమేష్, రూరల్ కన్వీనర్ గోళ్ళ వెంకటేష్, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

---

# బళ్లారి దుర్గమ్మ దేవాలయానికి విరాళం ఇచ్చిన దాతకు సన్మానం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని తాండ గ్రామంలో కొత్తగా నిర్మించిన బళ్లారి దుర్గమ్మ దేవాలయానికి బెలుగుప్ప జడ్పిటీసి మమత త్రిలోక్ రెడ్డి లక్ష రూపాయలు విరాళం ఇవ్వడంతో ఆదివారం బళ్లారి దుర్గమ్మ కళ్యాణమండపం నందు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు భీమ నాయక అధ్యక్షతన ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, వైసిపి నాయకులు శివలింగప్ప, శ్రీనివాసులు, మచ్చన్న, గోపాల్, కరుణాకర తదితరులు పాల్గొని




దేవాలయానికి విరాళం ఇచ్చిన జడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డికి పూలమాలలు శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం మమతా త్రిలోక్ రెడ్డి మాట్లాడుతూ బళ్లారి లో అత్యధిక మహిమగల బళ్ళారి దుర్గమ్మ దేవాలయమును బెలుగుప్ప తాండ గ్రామంలో బళ్లారి దుర్గమ్మ దేవాలయం నిర్మిస్తున్నామని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విరాళం అడిగిన తక్షణమే దేవాలయానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చారని, విరాళం ఇచ్చినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

# సందర్శకులను అప్రమత్తం చేయండి




**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** భైరవాణి తిప్ప ప్రాజెక్టు సందర్శించిన ఆర్డిఓ వసంత బాబు అధికారులు నాయకులు ఆదివారం బీటీపీ గ్రామంలోని ప్రాజెక్టును సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుకు కావలసిన సౌకర్యాలను త్వరగా పూర్తి చేయాలని ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ప్రయాణికులు సందర్శికులు తాకిడి ఎక్కువై ప్రాణికులకు ఇబ్బంది కలగవచ్చు అయితే ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ వారు గట్టి చర్యలు చేపట్టాలని ఆర్డీవో వసంత బాబు సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేయాలని ట్రాఫిక్ నియంత్రణ కు కృషి చేయాలని తెలిపారు నిన్న జరిగిన దుర్ఘటన మరల జరగకుండా చూసుకోవాలని అధికారులకు పోలీస్ శాఖ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజక్ వలి,డి ఈ గీత లక్ష్మి, రూరల్ సిఐ వెంకటరమణ, ఎస్సై ఈశ్వర్ నాయక్ ఎస్ఐలు క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న, ప్రాజెక్ట్ చైర్మన్ కాలువ నాగరాజు, బేలోడు సంజీవ, 75 వీరాపురం సర్పంచ్ నాగరాజు, శ్రీరాములు ప్రజలు రైతులు నాయకులు పాల్గొన్నారు.

---

# కళ్యాణదుర్గం మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తున్న సురేంద్రబాబు

## భారీ యంత్రాలతో శరవేగంగా జరుగుతున్న పనులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్** : ఓల్డ్ బస్టాండ్ వద్ద ఉన్న పెద్ద డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు శరవేగంగా ముగింపు దశకు చేరుకుంటున్నాయి. భారీ యంత్రాలతో పని శరవేగంగా దూసుకువెళుతుంది. ఇకనుండి వర్షం కురిసిన ప్రతిసారి ప్రజలు ఇబ్బంది పడే అవసరం లేదని పెద్ద డ్రైనేజీ కాలువ నుండి నీరు బయటకు వెళ్ళిపోతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెప్పిందే చేస్తాడు, అవసరమైతే చెప్పకపోయినా చేస్తాడు అనే రేంజ్ లో సురేంద్రబాబు పరిపాలన ఉందని ప్రజలందరూ కూడా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## ఎన్టీఆర్ వైద్య సేవలపై ఎవరూ ఆందోళన చెందవద్దు

- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- 9మంది లబ్దిదారులకు రూ.9.47లక్షల చెక్కులు అందజేత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ వైద్య సేవలపై ఎవరూ ఆందోళన చెందవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆదివారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పరిటాల సునీత లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 9మందికి ఆయా మండలాల నాయకులతో కలిసి రూ. 9. 47లక్షల చెక్కులు అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదుకుంటున్నారన్నారు. ఎప్పుడైనా పేదలకు ఆరోగ్యపరంగా సాయం చేయాలంటే.. ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని లబ్ధిదారులను పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ ద్వారా బిల్లులు మంజూరు చేసి ఆదుకున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్‌తో పాటు ప్రభుత్వాసుపత్రుల్లో కొనసాగుతున్నాయని.. కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో కొంత అంతరాయం ఉన్నా.. త్వరలోనే అవికూడా ప్రారంభమవుతాయన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. నెట్ వర్క్ ఆసుపత్రులతో చర్చలు జరుగుతున్నాయని రెండు రోజుల్లో సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలతో పాటు ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెంచుతున్నారని సునీత అన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దండి

## డీఎస్సీ 2025 వాల్మీకి ఉపాధ్యాయ ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో ఎంపీ అంబిక, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ విద్యార్థులకు.. మంచి విద్యను బోధించి .. వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని మెగా డీఎస్సీ 2025లో ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన వాల్మీకులకు అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు.రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2025లో ఎంపికైన 60 మంది వాల్మీకి బోయ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు ఆదివారం నగరంలోని ఎన్జీవో కార్యాలయంలో జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి వారసులుగా సాధించిన ఈ గొప్ప విజయం జాతి బిడ్డలందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఉపాధ్యాయ వృత్తిని వృత్తిని అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సూచించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పూర్తి చేయడం సంతోషమని, అన్ని రంగాలలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వారు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం ఆనందదాయకమన్నారు. అన్ని రంగాల్లోనూ వాల్మీకి బోయలు సత్తా చాటాలని, నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో ఎంపికైన మీరందరూ భావి భారత నిర్మాతలని, తరగతి గదుల్లో దేశ ప్రగతి నిర్మించే గురుతర బాధ్యత మీ అందరిపై ఉందని తెలిపారు.వాల్మీకి కుల బంధువుల సమక్షంలో నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించాలనే సదుద్దేశంతో అనంతపురం జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేపట్టామని వాల్మీకి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.సి.అక్కులప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ వరప్రసాద్ , వాల్మీకి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చైతన్యకుమార్, ఆర్థిక కార్యదర్శి పవన్ కుమార్, భాగ్యరాజు, శంకర్ నారాయణ, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, మలోబన్న, బాలకదిరప్ప,సంగప్ప, రవికుమార్, ఫణి, మంజు, వాల్మీకి ఉద్యోగులు,వాల్మీకి సంఘం నాయకులు బ్రహ్మయ్య,కొండపల్లి అక్కులప్ప, కార్పొరేటర్ రవి, జిల్లాలోని బోయ కులస్తులు పాల్గొన్నారు.





## సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి తహశీల్దార్ కార్యాలయంలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ హసీనా సుల్తానా తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. మండలంలోని ప్రజలు తమ సమ్యలపై అర్జీలు సమర్పించొచ్చని సూచించారు. అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## పాపసానిపల్లిలో వైయస్సార్ పార్టీ రచ్చబండ కార్యక్రమం నిర్వహణ..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండలం మెలవాయి పంచాయతీ పరిధిలోగల పాపసానిపల్లి,గ్రామంలోని ఆంగ్,సాంగ్,సూకి కాలనీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,నాయకులు కార్యకర్తలు ప్రజల ఆధ్వర్యంలో మూడవ రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ అధ్యక్షులు సిద్ధ గంగప్ప, జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి, నియోజకవర్గ మేధావుల విభాగం అధ్యక్షులు, శివానంద,మండల పార్టీ ఉపాధ్యక్షులు దశనాథ్ రెడ్డి,ఎంపీటీసీ,రామచంద్రప్ప, సర్పంచ్ రంగనాథ్,మండల కార్యదర్శి దేవరాజ్,సోషల్ మీడియా ఇంచార్జ్, పరంధామ రెడ్డి,నాయకులు రవిశంకర్ రెడ్డి, వేమారెడ్డి తిప్పేస్వామి చిన్నపరెడ్డి, రామిరెడ్డి,ఆనందప్ప,హరి ప్రసాద్,రామకృష్ణ, సూర్యనారాయణ, సాయి, రామచంద్ర,తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కులను సద్వినియోగం చేసుకుందాం

### ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చక్రే నాయక్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గిరిజనుల సామాజిక రాజకీయ విద్యా ఉద్యోగ కల్పన, సమగ్ర అభివృద్ధి కోసం రాజ్యాంగ బద్ధంగా లభించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రే నాయక్ తెలిపారు. ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐబిఎస్ఎస్ గిరిజనుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఏ రాజకీయ పార్టీలకి అనుబంధంగా కాకుండా స్వతంత్రంగా సేవలందిస్తున్న సమస్త అని తెలిపారు. నేటికీ పలు గిరిజన తండా లు సరియైన మౌలిక వసతులు లేక గిరిజనుల ఇబ్బందులు పడుతున్నారని, నిరక్షరాస్యత, మూడో నమ్మకాల కారణంగా అన్ని రంగాలలో బంజారాలు వెనుకబడి ఉన్నారన్నారు. రాష్ట్రంలోని గిరిజన జనాభా మేరకు ఐదు అసెంబ్లీ స్థానాలు అందాల్సి ఉండగా ఒక స్థానంలో సైతం బంజారాలకు ప్రాధాన్యత లభించలేదన్నారు. విద్యా ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బంజారాల ప్రాధాన్యత పెంపొందించుకోవడానికి ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఉన్నత చదువుల ద్వారా పలు గిరిజన తండా వాసులు సమాజంలో ఉన్నత స్థానంలో ప్రాతినిధ్యం పొందుతున్నారని ప్రతి ఒక్కరూ ఉన్నత చదు వులు చదివి సమాజంలో ఉన్నత స్థాయి చేరుకోవాలని, రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కులను సద్వినియోగం చేసు కోవాలని ఆయన అన్నారు. బంజారాల హక్కుల సాధన, మండలంలో బంజారా భవన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అతి పురాతనమైన విశిష్టమైన గిరిజన సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షించుకొంటూ భావి తరాలకు అందించేలా ప్రతి ఒక్కరు నడుచు కోవాలన్నారు. అనంతరం ఏఐబి ఎస్ఎస్ మండల నూతన కమిటీ అధ్యక్షులుగా రామాంజనేయులు నాయక్, కార్యదర్శిగా హనుమంతు, కోశాధికారిగా రాము నాయక్, మహిళా వింగ్ అధ్యక్షులుగా నాగమణి భాయ్, యూత్ ప్రెసిడెంట్ గా శివ నాయక్, లతో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్య క్రమంలో ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గోపాల్ నాయక్, జిల్లా అధ్యక్షులు రవీంద్ర నాయక్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, గోపీనాయక్ పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరలకు ప్రాధాన్యం కల్పిస్తాం

- వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ
- బిసిల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పార్టీ, నామినేటెడ్ పదవులతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గీయులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ వడ్డెర కులస్తులకు మేరకు గతంలో ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని వడ్డెర కులస్తులు కోరారని సొంత నిధులతో విగ్రహాన్ని అందచేశానని మంత్రి సవితమ్మ తెలిపారు. బీసీలకు టీడీపీతో, రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. రేనాటి యోధుడు, అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య దాష్టీకాలను ఎదిరించి మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికిన వడ్డే ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. వడ్డెరలను ఎస్టీలో చేర్చే అంశం సీఎం చంద్రబాబునాయుడు దృష్టిలో ఉందన్నారు. వడ్డెరలను అన్ని విధాలా అభివృద్ధి చెందేలా సీఎం చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి సవిత వెల్లడించారు. వడ్డెరలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలంటే విద్య తప్పనిసరి అని మంత్రి సవిత వెల్లడించారు. వడ్డెర సామాజిక వర్గీయుల వినతి మేరకు ఎస్ఆర్ఆర్ ట్రస్టు ద్వారా సొంత నిధులతో మండల కేంద్రంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షులు శేఖర్ తహసీల్దార్ మారుతీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, మాజీ సర్పంచ్ నరేష్ , నిమ్మల శ్రీధర్, సింగిల్ విండో ప్రసిడెంట్ చంద్ర, శీనపల్లి రవి , ఉత్తమ రెడ్డి, మనోహర్, హరీష్ రెడ్డి, గిరి, తిరుపాల్, టీడీపీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి, వడ్డెర సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వడ్డెర సామాజిక వర్గీయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు

**- ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి**
**-ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షలు**
**- పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో శనివారం రాత్రి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై విస్తృత సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ు ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పట్ల మన బాధ్యత అత్యంత కీలకమైనది. ప్రతి గ్రామం, ప్రతి వార్డు ప్రజలకు అభివృద్ధి ఫలాలు చేరేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి" అని ఆదేశించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఉద్దేశించి ప్రతి పంచాయతీ స్థాయిలో జరుగుతున్న రోడ్డు, డ్రైనేజీ, నీటి సరఫరా, హౌసింగ్ మరియు విద్యా సంబంధిత పనులపై తక్షణ రిపోర్టులు సమర్పించాలని, ఆలస్యానికి చోటు ఇవ్వవద్దని కఠినంగా సూచించారు. ప్రతి పనికి నాణ్యత ప్రధాన ప్రమాణంగా ఉండాలి అని స్పష్టం చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సమావేశం ముగింపులో ధర్మవరం అభివృద్ధి అంటే నాకో వ్యక్తిగత లక్ష్యం కాదుబీ ఇది మనందరి బాధ్యత. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా ధ్యేయం. ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మహేష్, ధర్మవరం, ముదిగు బ్బ, బత్తలపల్లి, తాడిమర్రి తహసిల్దార్‌లు సురేష్, నారాయణస్వామి, స్వర్ణలత, భాస్కర్ రెడ్డి, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ఆపస్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రి సత్య కుమార్ ని కలిసి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, టెట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎన్ సి టి ఈ చట్టంలో సవరణ చేసి ఉపాధ్యాయులకు టెట్ విషయంలో పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వం తరుపున సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెద్దలతో మాట్లాడి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరడమైనది. మంత్రిగారు స్పందిస్తూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఇప్పటికే చాలా ఆలస్యం అయినది.. కావున తొందరలోనే మీ సమస్య పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. టెట్ విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ అనంతపురం అధ్యక్ష, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి, ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, జిల్లా నాయకులు వెంకటేష్, వరదరాజులు,సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహతి లలిత సంగీత పాటశాలలో సంగీత సత్సంగం



అనంతపురం విద్య మేజర్ న్యూస్

అనంతపురం రెండవ రోడ్డు మహతి లలిత సంగీత పాటశాలలో ఆదివారం సంగీత సత్సంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. నటభూషణ్ శోభన్ బాబు నటించిన సూపర్ హిట్ చిత్రాలలోని పాటలను ఆలపించి అందర్నీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సంగీత పాటశాల అధినేత మహీధర్, ఎంపీ శ్రీనివాసులు, నాగరాజు టీచర్ శ్రీనివాసులు, శ్రీనివాస్, ఈశ్వరయ్య, ఆదినారాయణ రెడ్డి, రాధా, మాధవి, రామా రెడ్డి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన 475 మెట్రిక్ టన్నుల యూరియా



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మద్రాసు ఫర్టిలైజర్స్ యూరియా 475 మెట్రిక్ టన్నులు ఆదివారం జిల్లాకు చేరినట్లు అనంతపురం ఎడిఏ జిఎం అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. నగర శివారులోని రైల్వే వేగన్లకు చేరిన యూరియాను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ జిల్లాకు చేరిన 475 మెట్రిక్ టన్నుల యూరియాలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ కు 325 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్లకు 150 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

### అనంతపురంలో

## ఐదేళ్ల బాలుడు అదృశ్యం!!

**తల్లిదండ్రులు బయటకు వెళ్లిన సమయంలో**
**ఇంటి నుండి మాయమైన చిన్నారి సుశాంత్**
**అనంతపురం టౌన్‌లో విషాదకర ఘటన!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అరుణోదయ కాలనీకి చెందిన ఐదేళ్ల చిన్నారి అదృశ్యమయ్యాడు.వివరాల్లోకి వెళ్తే ,అనంతపురం టౌన్‌లోని అరుణోదయ కాలనీ .1-4-545 ఇంటిలో నివసిస్తున్న గోవిందు హరి కుమారుడు జి. సుశాంత్ (వయస్సు 5 సంవత్సరాలు) నిన్నటి దినం, రాత్రి 12.30 గంటల సమయంలో తన తల్లిదండ్రులు ఇంటి బయటకు వెళ్లిన సమయంలో ఇంటి నుండి కనపడకుండా వెళ్లిపోయినట్లు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.బాలుడు వెళ్ళిన సమయములో అడ్డగీతలతో ఉన్న స్కై బ్లూ టీ షర్ట్, గ్రీన్ కలర్ నిక్కర్ ధరించి, చామనచాయ రంగులో ఉన్నాడు. కుటుంబసభ్యులు, స్థానికులు బాలుడి కోసం తీవ్రంగా వెతుకుతున్నారు.తల్లి ఫిర్యాదు మేరకు అనంతపురం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో 210/2025 అదృశ్యం కేసు నమోదు చేయబడింది. పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు.బాలుడు ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారమివ్వగలరు.సంప్రదించవలసిన నంబర్లు.ఇన్స్పెక్టర్, అనంతపురం త్రీ టౌన్ 9490618679సబ్ ఇన్స్పెక్టర్, అనంతపురం త్రీ టౌన్. 9346917115

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

**అనారోగ్యంతో పడిపోయిన వ్యక్తిని హాస్పిటల్‌కు తీసుకువెళ్లిన ఎమ్మెల్యే**
**స్వామి దండాలు అంటూ కన్నీరు మున్నీరైన...బాధితుడు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** అనారోగ్యానికి గురై, అనాధల రోడ్డుపై పడి ఉన్న వ్యక్తిని ఎంతో మంది వాహనదారులు గమనించి సహాయం చేయని స్థితిలో పడి ఉన్న అభాగ్యునికి, ఎమ్మెల్యే సురేంద్రబాబు గమనించి, పవిత్రమైన అయ్యప్ప స్వామి మాలలో ఉండి కూడా, అనారోగ్యానికి గురై పడిపోయిన వ్యక్తి దగ్గరికి వెళ్లి నేనున్నానంటూ మానవత్వం చాటుకు%శీ%టు, ఎమ్మెల్యే సురేంద్రబాబు "మానవసేవే మాధవసేవ "అనే పదానికి నిలువెత్తు నిదర్శనంగా ఎమ్మెల్యే నిలిచారు. వివరాల్లోకెళితే ఆదివారం జరగబోయే వాల్మీకి మహర్షి విగ్రహణ ఆవిష్కరణ ఎమ్మెల్యే సురేంద్రబాబు తన సిబ్బందితో వెళుతుండగా రింగ్ రోడ్లో లేయలేని స్థితిలో పడిపోయిన వ్యక్తిని చూసి, నీకు నేనున్నానంటూ, అనారోగ్యానికి గురైన వ్యక్తికి ఊపిరి ఆడక ఇబ్బంది పడుతుంటే, గమనించిన ఎమ్మెల్యే ఆ వ్యక్తి బ్యాగ్ లో నుండి మినీ ఆక్సిజన్ బాటల్ ను రోగి నోట్లో తన సిబ్బందితో సహాయం అందిస్తూ, తన వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యానికి గురైన వ్యక్తి స్వల్పంగా మేలుకోగా, స్వామి దండాలు అంటూ కన్నీరుమున్నీరై ఎమ్మెల్యే సురేంద్రబాబు నమస్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**తహసిల్దార్ సురేష్ బాబు.**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ప్రభుత్వం, కలెక్టర్, ఆర్డిఓ అధికారుల ఆదేశాల మేరకు రాబోవు మంథా తుఫాను కారణంగా రాబోవు నాలుగు రోజులలో భారీ ఈదురు గాలులు, వర్షాలు కురిసే అవకాశం ఉన్నందువలన ధర్మవరం మండల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలోని అధికారులు సిబ్బందితో వారు సమావేశాన్ని ఏర్పాటు చేసి, అనంతరం ప్రజలకు తెలియజేయాల్సిన విషయాలను వారు తెలియజేశారు. ఈదురు గాలులకు చెట్లు పడి పోవడం, కరెంటు తీగలు జారి పోవడం జరుగుతుంది కావున చెట్ల క్రింద, కరెంటు స్థంబాల క్రింద ఉండకూడదు అని,నీరు వున్న చెరువులు, కాలువల దగ్గరకు పోకూడదు అని,ఎలాంటి అసాధారణ పరిస్థితి వున్నా తహశీల్దార్ కార్యాలయ కంట్రోల్ రూమ్ 9553929724,నంబర్లకు సమాచారం అందించితే తక్షణం పరిష్కారం చేస్తామని తెలిపారు.చిత్రావతి నది పరిసర ప్రాంతాల్లో ఉన్న వీఆర్వోలు, ప్రజలు రాబోవు తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా సామాగ్రి అందజేత

**-బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి.**



ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత కొన్ని సంవత్సరాలుగా క్రికెట్ క్రీడాకారులు తమకున్న స్తోమత ప్రకారం క్రికెట్ ఆట ఆడుకుంటూ ఉండేవారు. కానీ సరి అయిన, నాణ్యత కలిగిన క్రికెట్ క్రీడా సామాగ్రి లేకపోవడంతో ఎంతో నిరుత్సాహానికి గురయ్యేవారు. దీంతో బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి తనవంతుగా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 30 వేల రూపాయలు విలువ చేసే క్రీడా సామాగ్రిని క్రికెట్ క్రీడాకారులకు అందజేశారు. అనంతరం డోలా రాజారెడ్డి మాట్లాడుతూ మన ధర్మారం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచనల మేరకు తనవంతుగా, ఒక క్రీడాకారునిగా ఈ క్రీడా సామాగ్రిని ఇవ్వడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. అనంతరం క్రికెట్ క్రీడాకారులు డోలా రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు



**ధర్మవరం మేజర్ న్యూస్** ద్విచక్ర వాహనదారులు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే చర్య లు తప్పవని వన్ టౌన్ సీఐ నాగేం ద్రప్రసాద్ తెలిపారు. పట్టణంలో ఆదివారం త్రిబుల్ రైడింగ్, మైనర్లు బైకులు నడపడం, లైసెన్సు లేని వాహనాలు మొత్తం 28 ద్విచక్రవాహనాలను పట్టుకున్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ పట్టణంలో మైనర్లు ద్విచక్రవాహనాలు నడిపితే బైకులను సీజ్ చేస్తామన్నారు. ద్విచక్రవాహనాలలో ముగ్గురు వెళితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. చాలామంది ద్విచక్రవాహనదారులు లైసెన్సులు లేకుండా బైకులు నడుపుతున్నారని అలాంటి వారికి జరిమానా తప్పదన్నారు. ప్రతిఒక్కరూ లైసెన్సులు తీసుకోవాలని సూచించారు.

## పేకాట స్థావరంపై రూరల్ పోలీసుల ఉక్కు పాదం

**- 14 మంది అరెస్ట్, రూ. 1,66,150 నగదు 9 సెల్ ఫోన్లు, 4 కార్లు స్వాధీనం**



తాడిపత్రి,మేజర్ న్యూస్ పేకాట స్థావరంపై తాడిపత్రి రూరల్ పోలీసులు ఉక్కు పాదం మోపారు.పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని ఊరు చింతల గ్రామ పరిసర ప్రాంతాల్లో, కొండపై ఉన్న పెద్దమ్మతల్లి గుడి దగ్గర్లో పేకాట స్థావరంపై ఎస్సై ధరణి బాబు తన సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో భాగంగా 14 మంది జూదారులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 1,66,150 నగదు,4 కార్లు, 9 సెల్ ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శివ గంగాధర్ రెడ్డి తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు వితరణ




తాడిపత్రి, మేజర్ న్యూస్:పట్టణంలోని తాడిపత్రి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సరుకులు వితరణ చేశారు. నందలపాడులో శివకృష్ణ సాయి వృద్ధాశ్రమం నందు నిరుపేద కుటుంబానికి చెందిన గంధమ్మ కి రూ.1500 విలువ చేసి సరుకులను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ టి. సంజీవరెడ్డి, సెక్రటరీలు నారాయణస్వామి, లక్ష్మీ అనురాధ, నాగవాణి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి పరీక్షలు మెగా వైద్య శిబిరం

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గాజులపల్లి దగ్గర అరుణ జ్యోతి ఆశ్రమం లో ఉచిత కంటి వైద్య శిబిరం ను కడప జిల్లా జిల్లా అంధత్వ విధారణ సమస్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ప్రత్యేక, శాస్త్ర చికిత్సలు అవసరమైనవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిరుపేద కుటుంబానికి చెందిన మహిళలు, పురుషులు, ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేసుకోలేని వారికి వైద్యం అందిస్తామని ముజఫర్ తెలియ జేశారు. కూలి చేసే నిరుపేదలకు ఆర్థిక ఇబ్బందులు ఎన్నో ఉంటాయి వారి పిల్లల చదువు కోసం ఆర్థిక బదులు సరిచేసుకోవడానికి వారి కూలీ వేతనం సాలక వైద్యం పైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉంటారు అటువంటి వారికి ఉచిత కంటి పరీక్షలు చేసి వర్క్ తోడుగా నిలుస్తామని తెలియజేశారు. కదిరి ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ పేద ప్రజలకు ఉచిత కంటి అద్దాలు ఇవ్వబడునని ఎస్ ముజఫర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అరుణ ఆశ్రమం అరుణ్ జ్యోతి , సుధాకర్, గంగాధర్, ఆశ్రమం లోని మహిళలు పురుషులు పాల్గొన్నారు.



## కోచింగ్ క్యాంపు ఫైటర్స్ జట్టు విజయం

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు ఆదివారం జరిగిన క్రికెట్ పోటీలలో మొదట బ్యా టింగ్ చేసిన కోచింగ్ క్యాంపు ఫైటర్స్ జట్టు 30 ఓవర్లో 5 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేశారు. సాయి ప్రణీత్ 58 ప్రణయ్ 45 పరుగులు చేశారు. బాదల్ హ్యా ట్రిక్ వికెట్లు తీయడం విశేషం. తరువాత బ్యాటింగ్ చేసిన ఛాలెంజర్స్ జట్టు 30 ఓవర్లలో 110 పరుగులు చేశారు. సారథి తరుణ్ 62 నాటౌట్ రాణించిన ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్ కు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వ్యాయమ ఉపాధ్యాయులు సందీప్, హరి, రెడ్డప్ప, హారూన్ లు హాజరై క్రీడాకారులకు సలహాలు, సూచనలు ఇవ్వడమే కాక కదిరి మండల క్రికెట్ సంఘం స్పాన్సర్ చేసిన షూస్ ను ప్రతి భావంతులయినా క్రీడాకారులు సంతోష్, తరుణ్, జితేంద్ర, నందు లకు అందిం చారు. బాదల్ కు హ్యాట్రిక్ సాధించి నందుకు బ్యాగ్ ను బహుమతిగా అందించారు. మధ్యాహ్నం అండర్ 12 క్రీడాకారులకు మ్యాచ్ నిర్వహించినట్లు కోచ్ నజీర్ తెలిపారు.

# నేరస్తులు, రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** మహిళలు, బాలికలపై అత్యాచారాలు వేధింపులను పూర్తిస్థాయిలో కట్టడి చేసే దిశగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ కఠిన చర్యలు తీసుకుంటున్నారు మహిళలపై నేరాలకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించారు. పోలీసు స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తూ వారిలో మార్పు తీసుకురావాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా ఈరోజు ఆదివారం జిల్లా వ్యాప్తంగా నేరస్తులు ,రౌడీషీటర్లకు అన్ని ఎస్డిపిఒ , సర్కిల్ పోలీస్ స్టేషన్లలో అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లాలో మైనర్ బాలికలు, మహిళలు పై లైంగిక వేధింపులు, అత్యాచారాలు కిడ్నాప్ లు , హత్యలు , నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఈ నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వీటిని అరికట్టే విధంగా



ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే అమ్మాయిల వెంటపడి వేధించడం, వారికి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరస్తులు రౌడీ షీటర్లలో మార్పు రావాలని, లేదంటే నిరంతరం అటువంటి నేరస్తుల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి, రౌడీ షీట్స్ ను ఓపెన్ చేయడంతో పాటు, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి నేరస్తులు , రౌడీ షీటర్ల సత్ప్రవర్తనతో నడుచుకోవాలని ఎస్పీ హెచ్చరించారు.

**జిల్లావ్యాప్తంగా కౌన్సిలింగ్...**

జిల్లా ఎస్పీ ఆదేశాలతో, ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్ డివిజన్లోని అన్ని సర్కిల్ పోలీస్ , పోలీస్ స్టేషన్ల లలో , నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకనుండి నేరాలకు స్వస్తి పలకాలని పోలీస్ అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు సిబ్బంది, ఓపెన్ డ్రింకింగ్ ,పేకాట స్థావరాల చర్యలు చేపట్టారు. మహిళ నేరాలు, సైబర్ మోసాలు, పోక్సో కేసులు పై బాలికల వసతి గృహాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటో డ్రైవర్ కు అవగాహన కల్పిస్తూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ఓవర్లోడ్ తో పాటు అధిక వేగంగా వెళ్లడం వల్ల జరిగే ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు పోలీసులు అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా నేరాలను అరికట్టే విధంగా శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

## జూదరుల అరెస్ట్



**తనకల్లు మేజర్ న్యూస్:** తనకల్లు మండలం లోని నారేవాండ్లపల్లి గ్రామ పరిసరాల్లో ఆదివారం ఎస్ఐ గోపి సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.3,150నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగి స్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు. అనంతరం రౌడీషీటర్లపై సమీక్ష చేపట్టి, వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపి మాట్లా డుతూ రౌడీషీటర్లు చట్టాన్ని గౌర వించి, శాంతిభద్రతలను పాటించాలని సూచించారు. మద్యపానం, జూదం, అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండి కుటుంబ బాధ్యతలు గుర్తించి సమాజంలో మంచి ప్రవర్తనతో జీవించాలని సూచించారు. నేర రహిత జీవితానికి కట్టుబడి ఉండాలని, రౌడీ షీటర్ల ప్రవర్తనపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో హెడ్కా నిస్టేబుల్ రామాంజ నేయులు, పోలీసులు ఓబులేసు, వెంకటేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయండి

### మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి



**అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 26:** మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన కుటుంబ సభ్యులకు మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో జయప్రదం చేయాలని మండల కన్వీనర్ శ్రీ కృష్ణమూర్తి కోరారు. ఆయన మాట్లాడుతూ మన శాసనసభ్యులు ఎమ్మెల్సీ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి కృషితో మడకశిర మండలం బేగార్లపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమమును నేడు సోమవారం ఉదయం 10:30 కు అమరాపురం మండలంలోని తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ బేగార్లపల్లికి తరలి వెళ్లి ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని ప్రతి ఒక్కరిని కోరుచున్నాను. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి మరియు సుమారు 15 మంది శాసనసభ్యులు హాజరు కాగలరు కావున ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు విధిగా పాల్గొని జయప్రదం చేయగలరని ఆయన కోరారు.

# వైయస్సార్సీపి బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేద్దాం

మాజీ ఎమ్మెల్యే
దుద్దుకుంట
శ్రీధర్ రెడ్డి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి అబద్దాలతో ఓట్లు వేయించుకొని అన్ని వర్గాల ప్రజలను గాలికి వదిలేసి అభి వృద్ధి చేస్తున్నట్లు ఆర్భాటాలు చేస్తున్నారే తప్ప అక్కడ కూడా రూపాయి పని చేసిన దాఖలాలు లేవని పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పర్యటన లో భాగంగా నల్లమాడ, మసకవంకపల్లి, పులగం పల్లి, దొన్నికోట గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. దొన్నికోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువ నాయకుడు సిద్ధార్థ ఇంటి వద్ద కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పుట్టపర్తి నియోజకవర్గంలో డమ్మీ ఎమ్మెల్యే గా పల్లె సింధూర రెడ్డి అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని మాజీ ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రంలో పేద ప్రజల వైద్యం కోసం అప్పటి ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను మంజూరు చేస్తే దానిని అభివృద్ధి చేయడానికి కృషి చేయకుండా తమ నాయకుల ప్రయోజనాల కోసం ప్రైవేటీకరణ పేరుతో నాయకులు దోచుపెట్టడానికి ప్రైవేట్ పరం చేస్తూ పేద ప్రజల ఆరోగ్య విషయాలపై మొసలి కన్నీరు కార్చడం బాధాకరమన్నారు. 2029 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తేవడం కోసం, అహర్నిశలు కష్టపడి పని చేస్తేనే ఫలితం దక్కుతుందన్నారు. అందుకోసం రైతులు వ్యవసాయ రుణాలు లక్ష రూపాయల వరకు ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేవి ధంగా. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు డ్వాక్రా రుణాల మాఫీకి ప్రయత్నించడం



జరుగుతుందన్నారు. నూతన కమిటీలు దొన్నికోట గ్రామానికి చెందిన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసినట్లు సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వివరించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గోపాల్ నాయుడు, ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా బసినేని సిద్ధార్థ కమిటీ మెంబర్లు గాను కార్యదర్శులుగాను ఎంపిక చేసినట్లు తెలిపారు. నూతన కమిటీకి ఎంపిక చేసిన వారు పార్టీ అభివృద్ధి కోసం నిర్విరామంగా పని చేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు అనంతరం కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చిట్టి పాల ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి. టిడి కేశవరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, పోరకల రమణ, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ హెచ్ భాష, యువ నాయకుడు కోనపల్లి నరసింహారెడ్డి, సర్పంచ్ రాగినేని సరస్వతి నాగరాజు నాయుడు, మాజీ సర్పంచ్ ఆదినా రాయణ, గోపాల్ నాయుడు, గంగి నాయుడు, బాలాజీ నాయుడు, శివన్న నాయుడు, రామకృష్ణ, జగదీష్ బోస్, సీనియర్ నాయకులు ఆలం సాబ్, కమలాకర్, తిరుపతి, ఆశాది గంగిశెట్టి, ఆసాది ఆది నారా యణ, శ్రీనివాసులు, రామాపురం గంగప్ప, ఎస్సీ సెల్ నాయకులు లక్ష్మీనారాయణ, శంకర, ఆంజనే యులు, గోపాల్ నాయుడు, ప్రతాప్ పతి, చిన్న రాముడు, సోమశేఖర్, అవశేషు, సుకుమార్, రామ కృష్ణ, ఆదిమూర్తి, రామ మోహన్, గంగాద్రి, నరసింహులు, సుధాకర, మధు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గోవిందాపురంలో నిర్వహించిన పాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు..

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం గోవిందాపురం గ్రామ ప్రజలు పాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైయస్సార్సీపి, రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ అధ్యక్షులు వైసీ, గోవర్ధన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఆయనతోపాటు. ఎంపీటీసీ,జయరాం,సర్పంచ్,అనిత మండల కార్యదర్శి,నరేష్ రెడ్డి,నాగభూషణ్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి,నాగేంద్ర,బాలు,ఉమేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# "వెంట్రుకలపై ఆశ.. మోసపు ముళ్లు"

**"బట్టతలపైవెంట్రుకలు మొలిపిస్తామని చెప్పి లక్షల రూపాయలు కాజేసిన వీ కేర్ ఆస్పత్రి!"**
**స్టెరాయిడ్స్ వాడి బాధితులకు అనారోగ్యం!!**
**డబ్బులు తిరిగి ఇవ్వక నాలుగు నెలలుగా తిప్పుడు!!**
**గతంలో కూడా మోసపోయిన బాధితులు**
**నేటి తెలుగు సూర్యా దినపత్రిక వెల్లడి.**
**బాధితులు ఎందరో!!**


02 Oct 2025 - Page 1
అనంతలో హెయిర్ ప్లాంటేషన్!!
ఆసుపత్రి మాయాజాలం!!




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** వెంట్రుకల కలతో వెళ్లినాడు మనిషి,నమ్మకంతో నిండిన హృదయం %-% ఆశల గుడి.వైద్యం పేరుతో వెలసిన మాయమాటలు,వేలల్లో కాజేసిన వంచకుల ఆటలు.స్టెరాయిడ్ ముళ్లు గుచ్చిన చర్మమంతా,ఆరోగ్యం పోయింది, బాధ పెరిగింది అంతా."వెంట్రుకలు మొలుస్తాయి" అన్న మాట వల,అదే చుట్టుకుంది అతని జీవన గమల.వైద్యం అనగానే ఆశ నిండాలి,దోపిడీ కాదు, నమ్మకం నిలవాలి.ప్రజల కన్నీళ్లతో లాభం కొట్టినవాళ్లు,ఒక రోజు చట్టం ముందు తల వంచాలి వాళ్లు.అనంతపురం నగరంలో,వెంట్రుకలు మొలిపిస్తామని చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్న 'వి కేర్' ఆస్పత్రి మళ్లీ వివాదంలో చిక్కుకుంది.సాంకేతిక వైద్యం పేరుతో ఈ ఆస్పత్రి సిబ్బంది ప్రజల నమ్మకాన్ని దోపిడీ చేస్తూ లక్షల రూపాయల వసూలు చేస్తున్నారు.తాజాగా ఒక వ్యక్తి వీ కేర్ ఆసుపత్రిలో వెంట్రుకలు మొలిపించే చికిత్స తీసుకోగా వెంట్రుకలు రాకపోవడమే కాకుండా ఆరోగ్య సమస్యలు కూడా ఎదురయ్యాయి.చికిత్సలో భాగంగా నిషేధితమైన స్టెరాయిడ్స్ వాడడం వల్ల ఆయన అనారోగ్యానికి గురయ్యారు.ఇదే విషయంపై బాధితుడు ఆసుపత్రి సిబ్బందిని ప్రశ్నించగా, "డబ్బులు తిరిగి ఇస్తాం" అంటూ నాలుగు నెలలుగా మోసపరుస్తున్నారు.బాధితుడి ప్రకారం, ఆసుపత్రి వారు మొత్తం ?1,60,000 వసూలు చేసి, చికిత్స ఫలితం లేకపోయినా డబ్బులు తిరిగి ఇవ్వలేదని తెలిపారు.ఇక ఇదే ఆసుపత్రిలో గతంలో చికిత్స పొందిన పలువురు వ్యక్తులు కూడా ఇదే విధమైన మోసాలకు గురయ్యారని ఆరోపిస్తున్నారు. "వెంట్రుకలు మొలుస్తాయి" అంటూ పెద్ద ప్రకటనలు చేసి ప్రజలను ఆకర్షించి, చివరికి డబ్బులు వసూలు చేసి ఫలితం లేకుండా వదిలేస్తున్నారని వారు చెబుతున్నారు.తాజాగా మరో బాధితుడు, బీటెక్ విద్యార్థి, తన వెంట్రుకలు పోయి బాధపడుతూ వీ కేర్ ఆసుపత్రికి వెళ్లగా సిబ్బంది 'వెంట్రుకలు ఖచ్చితంగా వస్తాయి' అని నమ్మబలికారు. వద్ద డబ్బులు లేవని చెప్పినప్పటికీ, సిబ్బంది ఆయన పేరుతో ?60,000 ఈఎంఐ, లోన్ తీసిపెట్టి ట్రీట్మెంట్ ప్రారంభించారు.తర్వాత వెంట్రుకలు రాకపోవడంతో విద్యార్థి డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా, "మాకు సంబంధం లేదు, మీరు ఈఎంఐ, కట్టుకోండి" అంటూ వెళ్లగొట్టారని తెలిపారు.బాధితుడు ఆవేదనతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.ఇక బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, "స్టెరాయిడ్స్ వాడి మోసం చేస్తున్న వీ కేర్ ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేస్తున్నారు.


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# సత్యసాయి జిల్లాలో శాంతి భద్రతలే ప్రధాన లక్ష్యం!!

- నేరస్తులు,రౌడీ షీటర్ల పై ఉక్కు పాదమే.
- రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కు నేరుగా కౌన్సిలింగ్.
- శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించే ప్రసక్తే ఉండదు.
- కార్డెన్ సెర్చ్ లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్.



**హిందూపురం మేజర్ న్యూస్:-** శ్రీ సత్య సాయి జిల్లాలో శాంతిభద్రతలే ప్రధాన లక్ష్యం అని ఎవరైనా రౌడీషీటర్లు పాత నేరస్తులు శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించే ప్రసక్తే ఉండదని వారిపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం హిందూపురంలోని గుడ్డం కాలనీలో 120 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. రౌడీయిజం, నేర ప్రవర్తన ల పై తనదైన శైలిలో ఉక్కుపాదం మోపుతున్నారు.ఈ కర్డెన్ సర్చ్ లో ఇద్దరు డీఎస్పీలు, 5 మంది సీఐలు, 8 మంది ఎస్సైలు,మొత్తం 120 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా రౌడీ షీటర్లు అనుమానిత ఇండ్లను పరిశీలించారు.నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని 77 ద్విచక్ర వాహనాలు 7 ఆటో లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా సరే చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. 120 మంది సిబ్బందితో 10 పైగా బృందాలను ఏర్పాటు చేసి, 2 డ్రోన్ కెమెరాలు,బాడీ వార్న్ కెమెరాలు,మొబైల్ స్కానింగ్ డివైసెస్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు టెక్నాలజీ పరంగా అన్ని ఉపయోగించడం జరుగుతోందన్నారు. పాత నేరస్తులు రౌడీ షీటర్ల పై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యంగా చిలమత్తూరు రేప్ కేసులో నేరస్తులైన ఎరికల కావడి నాగేంద్ర, సాకే ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్ ఇండ్ల తో పాటు మోడల్ కాలనీలో ఉంటున్న నలుగురు యువకులు దాసరి అరుణ్, ఇస్మాయిల్, వసీం ఇండ్లను కూడా తనిఖీ చేసి హెచ్చరికలు జారీ చేశామన్నారు. వీరితోపాటు రౌడీ షీటర్ల ఇండ్లను కూడా తనిఖీ చేసి నేరాలకు ఎందుకు పాల్పడుతున్నారు? వీటికి గల కారణా లేమి? ఆర్థిక పరిస్థితులు ఏ విధంగా సహకరిస్తున్నాయి? వంటివి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ వరుసగా నేరాలకు పాల్పడుతున్న వారిలో దుర్గాప్రసాద్ ముఖ్య నిందితుడిగా ఉన్నాడని, వారి ఇంటి నుంచే మరో ఇద్దరూ నుంచి ముగ్గురు వరకు నేరస్తులు తయారవడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.అయితే రాత్రి సమయాల్లో తాగి గొడవలు, అల్లర్లు చేసే వారిపై కొత్త రౌడీ షీట్లు తెరవబడతాయనీ హెచ్చరించారు. రాబోయే రోజుల్లో జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత కఠినంగా అమలు చేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు మహేష్, నర్సింగప్ప,సీఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం ,జనార్దన్, ఆంజనేయులు, రాజ్ కుమార్ , ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# మీ ధైర్యానికి.. శభాష్!!

- మీ వంటి యువతే దేశానికి అవసరం
- ప్రాణాలొడ్డి బస్సు ప్రమాద బాధితులను కాపాడిన ధర్మవరం వాసులు
- వారిపై ప్రశంసల జల్లులు
- సన్మానించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: బస్సు ప్రమాదంలో భారీ ఎత్తున మంటలు చెలరేగిన ధైర్యంగా ముందుకెళ్లి పలువురి కాపాడినందుకు శభాష్ అంటూ... ధర్మవరం యువకులను స్వయంగా వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ప్రశంసించారు. రెండు రోజుల క్రితం కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 29 మంది సజీవ దహనం కాగా ప్రమాదంలో ఇరుక్కుపోయిన పదిమంది ప్రయాణికులను ధర్మవరం యువకులు ధైర్యంగా ముందుకెళ్లి కాపాడగలిగారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ శ్రీసత్యసాయిజిల్లా సొంత నియోజకవర్గం ధర్మవరం పర్యటన సందర్భంగా ఆదివారం బస్సు ప్రమాదంలో పలువురిని కాపాడిన హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీ విరోచిత్వాన్ని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నేరుగా ఆ యువకుల ఇండ్ల వద్దకు వెళ్లి సన్మానించడం పట్ల యువకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్న వేళ, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు లాగి రక్షించిన ఈ యువకుల చర్య మానవత్వానికి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి ప్రశంసించారు. మన సమాజంలో ఇలాంటి ధైర్యవంతులైన యువకులు ఉండటం గర్వకారణం. ప్రాణాలు ప్రమాదంలో ఉన్నప్పటికీ, వారు చూపిన సేవా మనోభావం ప్రతి యువతకు ఆదర్శం. మానవత్వం ముందు భయాన్ని జయించడం, సేవా తపనతో ముందుకు రావడం అనేది నిజమైన వీరోచిత చర్య అని అన్నారు. ప్రజల కోసం నిర్భయంగా ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడిన ధర్మవరం యువకులు హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీ మీరు సమాజానికి ప్రేరణ. మీలాంటి యువతే దేశం భవిష్యత్తు. మీ సేవా తపనకు హ్యాట్సాఫ్ అంటూ కితాబిచ్చారు.

# వైద్యం అందించడం లేదంటూ రోగి బంధువుల ఆందోళన

**వైద్యం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం**
**తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు**
**కనీస వైద్య సేవలు కరువైన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి**



**అనంతపురం, మేజర్ న్యూస్,**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆదివారం రాత్రి అత్యంత విచారకరమైన ఘటన చోటుచేసుకుంది. అనంతపురం నగర శివారులోని జేఎన్టీయూ విశ్వవిద్యాలయం ప్రాంతానికి చెందిన హరీష్ బాబు కు తీవ్రమైన గుండె నొప్పి రావడంతో వారి కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆ సమయంలో కనీస వైద్య సేవలు అందించడంలో వైద్యులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ వారి బంధువులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం పూర్తిగా వికటించి మృతి చెందే పరిస్థితి నెలకొని ఉన్న వైద్యం అందించడంలో వైద్యులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ మండిపడ్డారు. తమ స్వార్థంతో ప్రజల ప్రాణాలు మీదికి తీసుకువస్తారా అంటూ ప్రశ్నించారు. అత్యవసర వైద్య విభాగంలో కేవలం హౌస్ సర్జన్లు, పీజీ వైద్యుల దిక్కుగా మారింది అంటూ మండిపడ్డారు. విధులలో ఉండాల్సిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు కనుమరుగై అవుతున్నారని వారు మండిపడ్డారు. కనీస పర్యవేక్షణ లేని కారణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ఎంఓ అడ్మినిస్ట్రేటర్ల వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. విధులలో ఉన్న వారు కూడా కనీసం ఆప్రాన్, స్టెతస్కోప్, ఐడెంటి కార్డులు కూడా లేకుండా విధులకు హాజరవుతున్న పట్టించుకునేవారు కరువయ్యారంటూ మండిపడుతున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఆయన కూడా జిల్లాలో ఉన్న నేపథ్యంలో వైద్యులకు ఇక్కడి ఉన్నతాధికారులకు కనీస బాధ్యత లేదా అంటూ వారు మండిపడ్డారు. వైద్యం అందించాలంటే సేవగా కాకుండా బాధగా మీరు వ్యవహరిస్తున్న తీరుపై మండిపడుతున్నారు.




## ఈ నెల 31న రక్త దాన శిబిరం ఏర్పాటు

**యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్**

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లో ఉన్న సింహగిరి ఫోర్ వీలర్స్ ఓనర్స్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం 3వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31వ తేదీన శుక్రవారం యూనియన్ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ తెలిపారు. ఆసక్తిగల వారు ఎవరైనా రక్తదాన కార్యక్రమం లో స్వచ్ఛందంగా పాల్గొని,తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. సమాచారం కొరకు దాదాపీర్ (దాదు) 8106758143, వైస్ ప్రెసిడెంట్ రవి, సెక్రటరీ సైపుల్ల, గౌరవ అధ్యక్షులు ఈరప్ప ను సంప్రదించాలన్నారు.

# పార్టీకి చిత్తశుద్ధితో పనిచేసే వాళ్లనే కమిటీల్లో నియమించండి

**గ్రామ స్థాయిలో 'కోటి సంతకాల సేకరణ' పక్కాగా జరగాలి**
**ఈనెల 28 న జరగాల్సిన ర్యాలీ నవంబర్ 4వ తేదీకి వాయిదా**
**వైసీపీ నాయకులకు అనంత వెంకటరామిరెడ్డి సూచన**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్‌సీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి గ్రామ స్థాయిలో కమిటీల నియామకం చేపడుతున్నట్లు అనంతపురం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని రుద్రంపేట, ఏ.నారాయణపురం, రాజీవ్ కాలనీ, అనంతపురం రూరల్ పంచాయితీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీల నియామకం, ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణపై అనంత దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీల్లో కొత్తగా కమిటీలను నవంబర్ 16వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పంచాయితీకు ఒక అధ్యక్షుడు, నలుగురు ప్రధాన కార్యదర్శులు, నలుగురు కార్యదర్శులు, ఆరుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉంటారని చెప్పారు. అనుబంధ సంఘాలకు సంబంధించి యువజన, మహిళ, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలను కూడా పూర్తి చేయాలన్నారు. సోషల్ మీడియాకు సంబంధించి పంచాయితీకు ఇద్దరు ముగ్గురిని ఎంపిక చేయాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల చిత్తశుద్ధి ఉన్న వారిని కమిటీల్లోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. కమిటీలు వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయితీ పరిధిలో ఉన్న వైసీపీ నాయకులను సమన్వయం చేసుకుని వెళ్లాలని సూచించారు. గ్రామ స్థాయిల్లో సైన్యంలా పని చేసే కమిటీలు ఉండాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలో ఉంటాయని, పార్టీని బలోపేతం చేస్తూనే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పంచాయతీ స్థాయిలో 'కోటి సంతకాల సేకరణ' చేపట్టాలని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. పంచాయతీల్లో ప్రతి ఇంటికి వెళ్లి సంతకాల సేకరణ చేపట్టాలన్నారు. సంతకాల సేకరణతో పాటు 'ప్రజా వైద్యం.. ప్రజల హక్కు' పేరుతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేయాలని సూచించారు. ఈనెల 28వ తేదీన నియోజకవర్గ స్థాయిలో జరగాల్సిన ర్యాలీ తుఫాన్ దృష్ట్యా వచ్చే నెల 4వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని, కావున 4వ తేదీ పెద్దఎత్తున ర్యాలీకు హాజరవ్వాలని తెలిపారు.



## ఇంచార్జ్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.

**రొళ్ల,రూరల్ న్యూస్:** వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని దొడ్డేరి పంచాయతీ పిలిగుండ్ల గ్రామంలో ఆదివారం ఇంచార్జ్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సర్పంచ్ నాగేంద్ర, పంచాయతీ అధ్యక్షులు శ్రీరామ్, పంచాయతీ ఇంచార్జ్ ఎర్రగుంటప్ప, శీనప్ప, నాయకులు, పంచాయతీ కమిటీ మెంబర్లు,మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**రాష్ట్ర కుంచిటిగా వక్కళిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ**

**మడకశిర మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో నేడు నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఎంపీలు, 18 మంది శాసనసభ్యులు హాజరవుతారని రాష్ట్ర కుంచిటి గా వక్కళిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఆదివారం ఆయన మెళ వాయి, గోవిందపురం, గంగులవాయి పాళ్యం అదేవిధంగా కదిరేపల్లి గ్రామ పంచాయతీలలో నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు బేగార్లపల్లి గ్రామంలో నిర్వహించే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులకు చైర్మన్ లక్ష్మీనారాయణ దిశా నిర్దేశం చేశారు.



## డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహప్రతిష్టాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**మండల కన్వీనర్ కళ్ళుమరి నాగరాజు**

**మడకశిర, రూరల్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో నేడు నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎంపీలు,ఎమ్మెల్యేలు హాజరవుతారని మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు నేడు బేగార్లపల్లి గ్రామంలో నిర్వహించే బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలు, జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని బుల్లసముద్రం గ్రామపంచాయతీ నాయకులు కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించి, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ సర్పంచ్ జైపాల్, యూనిట్ ఇంచార్జ్ నాగేంద్ర, బాలకృష్ణ, హనుమంతప్ప ప్రసాద్, సంజీవప్ప, ప్రభాకర్, తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాల్మీకి సేవాదళ్ యువజన విభాగం నగర అధ్యక్షులుగా బోయ హర్షవర్ధన్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** వాల్మీకి సేవాదళ్ యువజన విభాగం నగర కమిటీని రాష్ట్ర అధ్యక్షులు అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బోయ రవికుమార్ ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం ఎంపిక చేశారు. వాల్మీకి సేవాదళ్ యువజన విభాగం నగర అధ్యక్షులుగా బోయ హర్షవర్ధన్‌ను ఎంపిక చేయగా, నగర ఉపాధ్యక్షులుగా బోయ పురుషోత్తం, నగర ప్రధాన కార్యదర్శిగా బోయ శ్రీనివాసులు, నగర సహాయ కార్యదర్శిగా బోయ సాయికృష్ణలను ఎన్నుకున్నారు. అలాగే ఉరవకొండ నియోజకవర్గం వాల్మీకి సేవాదళ్ యువజన విభాగం అధ్యక్షులుగా శివకుమార్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నగర అధ్యక్షులు బోయ హర్షవర్ధన్ మాట్లాడుతూ.. వాల్మీకుల ఎస్టీ సాధన కోసం తనవంతుగా పోరాడుతానని, జిల్లా కమిటీ తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. అలాగే తనకు ఈ పదవి అప్పగించిన యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బోయ రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.






## టెట్ నుంచి ఇన్ సర్వీస్ టీచర్స్ ని మినహాయించాలి..

**ఏపి వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్. గిరిధర్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో పని చేస్తున్నా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను సర్వీస్ తో నిమిత్తం లేకుండా టెట్ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు మినహాయింపు ఇవ్వాలని. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు మోడల్ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి నూతన యు డైస్ కోడ్ ఇవ్వాలి. ఉపాధ్యాయ, ఉద్యోగులకు 12వ పిఆర్సీ కమిటీ నియమించాలి అని, మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలి. సి.పి.యస్ ని రద్దు చేయాలని, పాత పెన్షన్ స్కీమ్ ని పునరుద్ధరించాలి. చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్ బకాయిలు ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీష్ రెడ్డి,సురేష్ కుమార్, ఆదినారాయణ స్వామి రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ వెంకట్ రెడ్డి, అల్తాఫ్ ఉస్సేన్, జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి త్యాగరాజు నాయక్, జిల్లా నాయకులు నాగేంద్ర, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైసిపి నాయకులు కార్యకర్తలు



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల పాపసానిపల్లి గ్రామంలో వైఎస్ఆర్పిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం పలువురితో సంతకాలు సేకరించడం జరిగినది. ఈ సందర్భంగా..ఆనందంగారెడ్డి మాట్లాడుతూ..వైయస్ జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెండు సంవత్సరాలు ప్రపంచాన్ని పట్టి పీడించిన కరోనా వ్యాధితో ప్రపంచమంతా సంక్షోభంలో ఉన్న కూడా రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ఆ సమయంలోనే ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేసి అందులో ఐదు కళాశాలలను పూర్తిచేసి వాటిని ప్రారంభించి పులివెందుల కళాశాల పూర్తి కావడంతో కేంద్ర ప్రభుత్వం కళాశాల నడపడానికి 50 సీట్లను కూడా మంజూరు చేయడం జరిగినది.కానీ ఇప్పటి కూటమి ప్రభుత్వం వాటిని ప్రారంభించకుండా అడ్డుకొని రాష్ట్రంలోని పేదలకు వైద్య విద్యను అందకుండా చేస్తుందని పేద ప్రజల పట్ల ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆనంద రంగారెడ్డి,తో పాటు మేధావుల విభాగం అధ్యక్షులు శివానంద, మండల పార్టీ కార్యదర్శి తిప్పేస్వామి,దేవరాజ్,పరంధామ రెడ్డి,వేమారెడ్డి,రవిశంకర్ రెడ్డి,హరి ప్రసాద్, సాయి,హరీష్,ఆనందప్ప,రామకృష్ణ, సూర్యనారాయణ రెడ్డి,ఎంపీటీసీ, రామచంద్రప్ప, సర్పంచ్ రంగనాథ్,నరేష్, రఘు,తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపనకు వితరణ..

## విరాళం ఇస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహప్ర తిష్టాపనకు విరాళం వితరణ చేశారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆ సేవా సమితి ఉప కార్యదర్శి పై తోట రఘు, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి ఆయన విరాళం అందజేశారు. గుమ్మగట్ట మండలం కే.పీ.దొడ్డి గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం సభ్యులు గ్రామంలో మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్ళి విరాళం కోరారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరపున మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులకు రూ.10100లు విరాళామందించి ఎలాంటి గొడవలకు తావివ్వకుండా మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. విరాళం అందుకున్న ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు నాగరాజు, కుశాల్, తిమ్మప్ప, ఈరన్న, పాలయ్య, మల్లికార్జున, రామాంజనేయులు మాట్లాడుతూ విరాళం అడిగిన వెంటనే కుల, మత రాజకీయాల కతీతంగా తన వంతు సహాయంగా విరాళం అందించి మానవతా దృక్పథం ను చాటుకున్నారని వారు కొనియాడారు. తాను కష్టించి సంపాదించిన సంపాదనలో ఉత్సవాలకు, దేవాలయాలకు, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు, పేదల వివాహాలకు, అన్న సంతర్పణ కార్యక్రమాలకు కాదు, లేదు అనకుండా విరాళం వితరణ చేయడం ఆయనకే సాధ్యమని వారు పేర్కొన్నారు. విరాళం అందిస్తూ అన్ని సామాజిక వర్గాల వారి నుండి మనసున్న వ్యక్తిగా మన్ననలు పొందడం అభినందించదగ్గ విషయమని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, అజయ్ టైలర్ రఘు, మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్సన్, రఘు నాయక్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ పాల్గొన్నారు.



## డాక్టర్ ప్లస్ ఫార్మసీ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని టవర్ క్లాక్ కూడలిలో ఉన్న డాక్టర్ ప్లస్ ఫార్మసీ మొదటి వార్షికోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఫార్మసీ నిర్వాహకులు ప్యారి, మున్నా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని చిన్న పిల్లల వైద్య నిపుణులు సి వి మదన్ కుమార్ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా జన్విత హాస్పిటల్ ఆస్పత్రి మహిళ వైద్యులు డాక్టర్ భారతి హాజరయ్యారు. ఆపై కేక్ కట్ చేసి మొదటి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. సందర్భంగా డాక్టర్ ప్లస్ ఫార్మసీ నందు ప్రతి నెల మొదటి ఆదివారం డాక్టర్ భారతి అందుబాటులో ఉంటారని, సంతాన సాఫల్య పరీక్షలను అతి తక్కువ ఖర్చుతో నిర్వహిస్తారని తెలియజేశారు. అనంతపురం నందు ఇప్పటికే అనేక సంవత్సరాలుగా డాక్టర్ భారతి వైద్య సేవలు అందించడం జరుగుతోందని, సామాన్యులకు సైతం అది తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గంలో వారు సైతం డాక్టర్ భారత సేవలు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వినాయక హోండా షోరూం అధినేత కిషోర్ కుమార్ రెడ్డి, ఎం.ఎస్. పెయింట్స్ నిర్వాహకులు ఇమ్రాన్, సిబ్బంది పాల్గొన్నారు.



## పెంగ్విన్ మాంటిస్సోరి స్కూల్లో
# మెగా రక్తదాన శిబిరం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని సంజీవ నగర్ 0 రోడ్ లో గల పెంగ్విన్ మాంటిస్సోరి స్కూల్ & ట్యూషన్ సెంటర్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2004-07 సైన్స్ స్టూడెంట్స్ బ్యాచ్ సహకారంతో రక్తదాన శిబిరం, నేత్రదాన ప్రతిజ్ఞ శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది రక్తదానం చేసి, 30 మంది నేత్రదాన దాతలు పాల్గొన్నట్లు రక్తదాన శిబిర నిర్వాహకులు నాగ రంగయ్య, మహేంద్ర, ప్రతాప్ రెడ్డి, పెంగ్విన్ మాంటిస్సోరి స్కూల్ ప్రిన్సిపాల్ జీలాన్ బాషా, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.హరి తెలిపారు. అనంతరం రక్తదాతలందరికీ రెడ్ క్రాస్ బృందం సర్టిఫికెట్ అందజేశారు. అలాగే 1 లక్ష ప్రమాద బీమాను నమోదు చేసినట్లు తెలిపారు.

## కురుగుంట గోవిందుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

### ఆసియా ఇంటర్నేషనల్ సాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం

**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 26:** శ్రీ సత్య సాయి జిల్లా కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామానికి చెందిన కురుగుంట గోవిందుకు గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది .ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం అంతర్జాతీయ అక్రిడేషన్ సంస్థ ఐఏఓ (యు ఎస్ ఏ) భారత ప్రభుత్వం నీతి అయోగ్ కింద యు జి ఎఫ్ టి రాగ్డ్ యూనిట్ 84,22/2023 ఐ ఎస్ ఓ 9001:2015 అకాడమీ వారు గౌరవ డాక్టరేట్ను తమిళనాడు రాష్ట్రం హొసూరు నందు 25వ తేదీన ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిల్లా చంద్రం ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు అనేక సేవా కార్యక్రమాలు సామాజిక సేవలు కల్చరల్ ప్రోగ్రామ్స్ సమాచార హక్కు చట్టం పలు సేవా సామాజిక సేవలు అత్యుత్తమ కృషి కారణంగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయం వారు గుర్తించి గౌరవ డాక్టరేట్ పట్టాను షీల్డ్ ను మెడల్ను ప్రధానం చేశారు ఈ గౌరవ డాక్టరేట్ ను అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రాబోయే రోజుల్లో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలియజేశారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు వితరణ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని తాడిపత్రి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సరుకులు వితరణ చేశారు. నందలపాడులో శివకృష్ణ సాయి వృద్ధాశ్రమం నందు నిరుపేద కుటుంబానికి చెందిన గంధమ్మ కి రూ.1500 విలువ చేసి సరుకులను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ టి. సంజీవరెడ్డి, సెక్రటరీలు నారాయణస్వామి, లక్ష్మీ అనురాధ, నాగవాణి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించిన
# జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్

**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 26:** హైదరాబాద్ లోని మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ సాహెబ్(ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జమైత్ ఏ ఉలేమా హింద్ అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్సీ )వారి ఇంటికి వెళ్లి వారి మృతిపై వారి కొడుకు మౌలానా సాబీర్ సాహెబ్ (జమైతే ఉలేమా ఏ హింద్ తెలుగు రాష్ట్రాల జనరల్ సెక్రటరీ) ను మరియు కుటుంబసభ్యులకు కలిసి వైస్సార్సీపీ పార్టీ తరుపున సంతాపం తెలపడం జరిగింది ... ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ మాజీ చైర్మన్, గౌసులాజమ్ ఆధ్వరంలో మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ మరియు మైనారిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్ (అనంతపురం), మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్లు మదీనా దస్తగీర్ (కడప), కరీముల్లా (భీమవరం), మాజీ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ నిజాం, వైజాగ్ మునిసిపల్ కార్పొరేటర్ ఇమ్రాన్ , రాష్ట్ర హజ్ కమిటీ మాజీ డైరెక్టర్ ఇబదుల్ల గారు తదితరులు పాల్గొన్నారు. మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ సాహెబ్ కుటుంబ సభ్యులను కలిసి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాను సారం వారి తరపున సంతాపం మరియు జగన్ మోహన్ రెడ్డి గారి సందేశం తెలిపారు. జమియత్ ఉలమా



తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ అయిన మౌలానా షబ్బీర్ అహ్మద్ సాహెబ్ గారు ప్రముఖ అలిమ్-ఏ-దీన్ (ఇస్లామిక్ పండితుడు), ప్రజాసేవ పట్ల అంకితభావంతో ఉన్న సామాజిక నాయకుడు, మరియు మానవతావాది అని వారు పేర్కొన్నారు. మౌలానా షబ్బీర్ అహ్మద్ సాహెబ్ గారి నిస్వార్థ సేవలు, వినయం, మరియు ప్రజల పట్ల కట్టుబాటు ఎల్లప్పుడూ స్మరించబడుతాయని అన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి తరఫున ఈ మరణం ఎంతో బాధాకరమని, మౌలానా గారి సేవలు మైనార్టీ సమాజానికి అమూల్యమని నాయకులు తెలిపారు..అలాగే, ఆయనకు డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి గారితో ఉన్న సన్నిహిత సంబంధం మరియు మైనార్టీలకు 4% రిజర్వేషన్ అమలు చేయడంలో ఆయన పోషించిన కీలక పాత్రను గుర్తుచేశారు.

# సర్దార్ ఐక్యత మార్చ్‌ను విజయవంతం చేయండి

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 31వ న కేంద్ర యువజన సంక్షేమ శాఖ నిర్వహించనున్న సర్దార్ ఏ 150 ఐక్యత మార్చ్ ను విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్ల బాయ్ పటేల్ 150 వ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకుని సర్దార్ ఏ150 ఐక్యత మార్చ్ ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్ పాదయాత్ర ను ఈల 31న ఉదయం ఎన్ని గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్దార్ పటేల్ మొదటి హోమ్ మంత్రి గా పని చేసి ఆయన సారథ్యంలో భారత దేశం విభజన కాకుండా 565 సంస్థానాలను ఉక్కు సంకల్పం తో ఏకం చేసి దేశం లో విలీనం చేశారన్నారు. ఆయన స్ఫూర్తి తో ప్రజలలో దేశ భక్తి, ఐక్యత, మన జాతీయ గర్వం అనే నినాదంతో 31న అనంతపురం లో ఆర్ట్స్ కళాశాల నుంచి పాదయాత్ర ప్రారంభం అయ్యి టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, జిల్లా పరిషత్ ఆఫీస్ మీదుగా కోర్టు రోడ్డు నుంచి తిరిగి ఆర్ట్స్ కాలేజ్ వరకు దాదాపు 5 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు., ఇందులో అధికారికంగా జిల్లా కలెక్టర్,ప్రజా పతినిధులు, అధికారులు పాల్గొంటారని, ప్రజలు భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు.అనంతరం మంత్రి సర్దార్ ఏ150 ఏకతా మార్చ్ పోస్టర్లను అవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జ్ జి. శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్ కుమార్, జయ మారుతి, బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, మై భారత్ సెలక్షన్ జిల్లా కమిటీ మెంబర్ అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి ,చక్రధర్ యాదవ్,అజేష్ యాదవ్,సాయి వివేక్ , మై భారత్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పరిటాల సునీతమ్మ పై ఆరోపణలు చేస్తే ఊరుకోం

**ఆత్మకూరు మేజర్ న్యూస్ అక్టోబర్ అక్టోబర్ 26:** ఆత్మకూరు మండల పరిధిలోని టిడిపి కార్యాలయం వద్ద ప్రెస్ మీట్ లో మండల కన్వీనర్ బోయగంటి శ్రీనివాసులు మాట్లాడుతూ పాపం పేట పాపం నీదే ప్రకాష్ రెడ్డి నీవు ఒక రాజకీయ నిరుద్యోగివి ప్రకాష్ రెడ్డి నీ రాజకీయ పబ్బం గడుపుకోవాలని పాపం పేట వాసులను భయందోళనకు గురి చేస్తున్నావ్ ప్రకాష్ రెడ్డి పరిటాల సునీతమ్మ గారు నిజంగానే పులినే తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన మరుక్షణం నుంచి అన్నివర్గాలు సుఖసంతోషాలతో ఉండాలని రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపుస్తున్న పరిటాల సునీతమ్మ గారు అనేది గుర్తు పెట్టుకో ప్రకాష్ రెడ్డి 2019 నుంచి 2024 వరకు రాప్తాడు నియోజకవర్గంలో ప్రకాష్ రెడ్డి %మీరా% పదవిని అడ్డం పెట్టుకొని రాజకీయ రాక్షేసుడిలా మీ కుటుంబ సభ్యులు దొంగల ముఠా గా తయారయ్యి నిలువదోపిడి చేసి వందల కోట్ల రూపాయలు దోచుకోవడమే కాకుండా పేదల భూములు ఖబ్జాలు చేసింది వాస్తవం కాదా ప్రకాష్ రెడ్డి పాపం పేటలో ఒక్క సెంటు స్థలం కూడా కబ్జా కు తావులేకుండా పాపం పేట వాసులకు అండగా పరిటాల సునీతమ్మ గారు అండగా ఉంటారు. సుభాషరెడ్డి నీ అనుచరుడే ప్రకాష్ రెడ్డి సుభాష్ రెడ్డి తో నీకు చీకటి ఒప్పందలు కుదరకనే పరిటాల కుటుంబం పై పిచ్చి కూతలు కుస్తున్నావ్ ప్రకాష్ రెడ్డి అమ్మ డైరీ పేరుతో అక్క చెల్లమ్మలతో 10కోట్ల రూపాయలు వసూలు చేసి అక్రమంగా వ్యాపారాలు చేసింది నీవు కాదా ప్రకాష్ రెడ్డి ఆలమూరు గ్రామానికి చెందిన వాల్మీకి కులస్తుల భూములు బెదిరించి తక్కువ రేటుతో తీసుకున్నది వాస్తవం కాదా ప్రకాష్ రెడ్డి పాపం పేట భూముల పై 950 ఎకరాలు అంటావ్ 230 ఎకరాలు అంటావ్ 25 ఎకరాలు అంటావ్ పూటకో మాట మాట్లాడి పరిటాల కుటుంబం పై తప్పుడు నిందలు వేస్తె చూస్తూ ఊరుకునేది లేదు ప్రకాష్ రెడ్డి అని తెలిపారు.



## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీని జయప్రదం చేయండి

**రాష్ట్ర ఎంపీపీ ల సంఘం కార్యదర్శి కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి**

**కూడేరు మేజర్ న్యూస్:** మంగళవారం ఉరవకొండ లో జరుగు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీ ని జయప్రదం చేయండిఅని రాష్ట్రఎంపీపీల సంఘము కార్యదర్శి కూడేరు మండల ఎంపీపీ నారాయణ రెడ్డి.మండల అధ్యక్షులు బైరెడ్డిరామచంద్రారెడ్డి, పిలుపునిచ్చారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకుఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ విశ్వేశ్వర్ రెడ్డి,ఆదేశాలమేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్28వ తేదీన ఉరవకొండ నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించే ర్యాలీ పోస్టర్లను విడుదల చేసినట్లు తెలిపారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 17 మెడికల్ కాలేజీలో 8500 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన వైద్య కళాశాలలు ఈరోజు ప్రైవేటీకరణ చేయడం దారుణమనిఅన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ధనాన్ని వారి ప్రచార ఆర్భాటాలకు వేలకోట్లు వృధా చేస్తుంది. అటువంటిది ఎంతోమంది పేద విద్యార్థులకి ఉపయోగపడే ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో, కూడేరు మండల అబ్జర్వర్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, విద్యార్థి విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంజునాథ్ రెడ్డి, ఎంపీపీ సుబ్బమ్మ, సర్పంచ్ రంగారెడ్డి ధనుంజయ,ఓబులేసులు,ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డే గంగాధర్, నాయకులు తోపుదుర్తి రామాంజనేయులు, రామదుర్గం కిష్టప్ప,రమేష్ నాయక్, శంకర్ నాయక్, బోయ నరేష్, కో ఆప్షన్ నెంబర్ సర్దార్, రాజన్ గౌడ్,సంజీవ్ ఎర్రి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

**ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే రైతు ఆత్మహత్యలకు కారణం**

**రైతుల వ్యవసాయం లాభసాటి వ్యవసాయంగా మార్చే విధానాలు కావాలి.. మండల రైతు మహాసభలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి**




పెద్దవడుగూరు మేజర్ న్యూస్: రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చే ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం సంఘటితంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దవడుగూరు మండలం క్రిష్టపాడు గ్రామం లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల మహాసభను సంఘం నాయకులు డి దస్తగిరి అధ్యక్షత నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి సిఐటియు జిల్లా నాయకులు నిర్మల సీనియర్ నాయకులు అనిమిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించారని విమర్శించారు. ప్రభుత్వాల విధానాలు ఫలితంగానే రైతుల వ్యవసాయం నష్టాల్లో ఉందని, ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చడం దుర్మార్గమని విమర్శించారు. రైతాంగం కోరుతున్న విధంగా మద్దతు ధరల గ్యారంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అప్పుల్లో ఉన్న రైతుల రుణాలు మాఫీ చేయాలని కోరారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం సోలార్ కు భూసేకరణ చేయాలని బలవంతపు భూ సేకరణ ఆపాలని ప్రస్తుతం ఉన్న లీజు విధానం కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నది రైతులకు నష్టదాయకమైనది కావున మార్పు చేసి రైతులకు అనుకూలంగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తూ జీ.వో ఇచ్చింది. అమెరికాలో వ్యవసాయ సబ్సిడీలు ఎక్కువ పత్తి తక్కువ ధరకు వస్తుంది. మనదేశంలో కంపెనీలు అన్నీ ఏడాదికి అవసరమైన పత్తిని దిగుమతి చేసుకొని నిల్వ పెట్టుకుంటాయి. మరొక మూడు మాసాలలో మన దేశంలో పత్తి వస్తుంది అప్పటికి గోడౌన్లు నిండా పత్తి నింపుకున్న కంపెనీలు పత్తి కొనుగోలు చేయవు. పత్తి కొనేవారు లేక మన రైతాంగం అతి తక్కువ ధరలకు వ్యాపారులకు తమ పత్తిని అమ్ముకోవాల్సి వస్తుంది. సుంకం తగ్గింపు వల్ల అమెరికన్ కంపెనీలకు మన పత్తి కంపెనీలకు లాభాల పంట పండుతుంది. మన రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అవుతాయి. మన దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలు అత్యధిక భాగం పత్తి రైతులే. గత ఏడాదే మన పత్తి రైతాంగం మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకొని నష్టపోయారు. ఈ దిగుమతులు వచ్చిపడితే ఈ ఏడాది మన పత్తి రైతులు మరింత నష్టపోతారు. ఆగస్టు 15వ తేదీన ప్రధానమంత్రి మన దేశ రైతాంగానికి అండగా నిలబడతామని మూడుసార్లు వక్కాణించి చెప్పారు. ఆ ప్రసంగం జరిగిన మూడు రోజులకే పత్తి దిగుమతి సుంకాలు తగ్గింపు జిఓ రద్దు చేసి రైతుల దగ్గర ఉన్న మొత్తం పత్తి , మొక్కజొన్న షరతులు లేకుండా గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రెండో విడత వెంటనే రైతులకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి క్రిష్ణ నారాయణ అధ్యక్షులు ఆదినారాయణ రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు మద్దిలేటి సత్యనారాయణ మహమ్మద్ రఫీ హరి గోపాల్ శివ కృష్ణ గొర్డలిరాయుడు సుధీర్ రెడ్డి పెద్దయ్య వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో శ్రీనివాసపురంలో నివసిస్తున్న బాల ఓబులేసు పక్షవాతంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఆ కుటుంబం ఆర్థికంగా చితకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 5వేలు రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులు బాల ఓబులేసు భార్య సుజాతమ్మ కి ఆదివారం అందజేయడమైనది. సేవా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ సమాజ సేవ చాలా ఉన్నతమైనదని మహా యోగులు సెలవిచ్చారు. అటువంటి సేవ లభించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు గురప్ప అధ్యక్షులు రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు సభ్యులు మారుతీ ప్రసాద్ (అర్చకులు) కుటుంబ సభ్యులు సుజాత భాను జయంతి పాల్గొన్నారు.

## పరిటాలకుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ సహించబోము

**-మార్కెట్ యార్డ్ డైరెక్టర్ స్వర్ణక్క**



రాప్తాడు మేజర్ న్యూస్ : పరిటాల కుటుంబంపై అనుచిత వాఖ్యలు చేస్తే చూస్తూ సహించబోము అని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ స్వర్ణక్క మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై మండిపడ్డారు. పాపంపేట భూ వివాదంపై ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం ఆమె మాట్లాడారు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిన పరిటాల కుటుంబం పై విమర్శలు చేయడం సిగ్గుగా ఉందని గత వైయస్సార్ ప్రభుత్వంలో భూకబ్జాలు పేద ప్రజలను బెదిరిస్తూ పంచాయతీలు చేసి వారి భూములను ఇతరులకు కట్టబెట్టలేదా..పాపంపేట పంచాయతీలో భూ దందాలు కబ్జాలు చేయలేదా అని స్వర్ణక్క ప్రశ్నించారు. ఇంకొక్కసారి పరిటాల కుటుంబం గురించి గానీ పరిటాల శ్రీరామ్ గురించి గానీ విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు.

# రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే పరిటాల కుటుంబం పై ప్రకాష్ రెడ్డి ఆరోపణలు

**-ప్రతి అడ్డమైన సమస్యను పరిటాల కుటుంబానికి ఆపాదించడం ప్రకాష్ రెడ్డికి అలవాటైపోయింది**

**-పాపంపేట భూమి సమస్యపై మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కి కౌంటర్ ఇచ్చిన మండల తెదేపా నేతలు**




**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఘోరమైన ఓటమి తర్వాత మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మతిభ్రమించి నియోజకవర్గంలో ఎక్కడ సమస్య జరిగిన అది పరిటాల కుటుంబానికి ఆపాదించడం అలవాటు చేసుకుని రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు కుటిల రాజకీయాలు చేస్తున్నాడని పరిటాల కుటుంబం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై ఘాటుగా స్పందించారు . ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ఆధ్వర్యంలో పాపంపేట భూ వివాదం పై మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పరిటాల కుటుంబంపై చేసిన ఆరోపణలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు దగ్గుపాటి శ్రీనివాసులు , గంగలకుంట రమణా, గంగలకుంట కిష్ట , డిష్ వెంకట్రాముడు , రాజశేఖర్ రెడ్డి , జాఫర్ లు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గత వైయస్సార్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో చేసిన అవినీతి , భూ కబ్జాలు జగనన్న కాలనీలో చేసిన అవినీతి , రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి భారీగా నగదు వసూలు చేశారని అలాంటి అవినీతి సొమ్ముతో కోట్లకు పడగలెత్తారని వారు చేసిన అవినీతి బయటపడకుండా ప్రజలను డైవర్షన్ చేయడానికి నియోజకవర్గంలో ఎలాంటి సమస్య జరిగిన దానిని పరిటాల కుటుంబం పై నెట్టడం ప్రకాష్ రెడ్డికి అలవాటు అయిపోయిందని పాపంపేట భూ సమస్య కోర్టులో ఉన్నదని దానిపై ఎవరు జోక్యం చేసుకునే పరిస్థితి లేదని ప్రజలను మభ్య పెట్టడానికి ప్రకాష్ రెడ్డి ఈ భూ సమస్యలకు పరిటాల కుటుంబ సభ్యులను తెస్తున్నారని ఈ సంఘటన ద్వారా జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పడేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ప్రకాష్ రెడ్డి పై మండిపడ్డారు . పరిటాల కుటుంబం ప్రజలకు అండగా ఉంటుందే తప్ప ప్రజలను ఎప్పటికీ ఇబ్బంది పెట్టదని తెలిపారు . తెదేపా పార్టీ క్రమశిక్షణకు మారుపేరని ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అభివృద్ధి సాధించడమే తప్ప అన్యాయాలకు వారి కుటుంబంలో తావు లేదని అన్నారు . వైకాపా నాయకులు నోటికి వచ్చినట్లు పరిటాల కుటుంబం పై మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# సొమ్ము ఒకరిది సోకు ఒకరిది..

**మిల్క్ బ్యాంక్ మాటున కిందిస్థాయి ఉద్యోగులపై ఒత్తిళ్లు**

**అడ్మినిస్ట్రేటర్ లతో పెట్టుకుంటే మీ సంగతి అంతే అంటూ బెదిరింపులు**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కర్ర పెత్తనంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిల్క్ బ్యాంక్ మాటున ఉన్నతాధికారిని కింది స్యి ఉద్యోగులను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధంలేని ఇతర విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులను ప్రతినెల 2000 రూపాయల చొప్పున నగదు అందించాలని లేకపోతే మీ అంతు చూస్తానంటూ బెదిరింపులకు దిగిన వైనం ఇటీవల వైరల్ గా మారింది. గతంలో నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జిల్లాలో ఎక్కడ లేని విధంగా మిల్క్ బ్యాంక్ ఏర్పాటుకు సంబంధించి సిఎస్ఆర్ నిధుల ద్వారా ఓ ప్రధాన కంపెనీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మిల్క్ బ్యాంక్ ను ఏర్పాటు చేశారు. ఇందులో వారు అందించిన నిధులు పూర్తిగా తప్పుదోవ పట్టించి ఆడి స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని పెద్ద ఎత్తున విమర్శలు వెలువత్తాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో తల్లులకు అనీమియా సమస్యతో పాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జిల్లాలో మిల్క్ బ్యాంక్ ఏర్పాటు ఎందుకని అనేక రకాలుగా ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. కానీ ఎవరి మాట వినకుండా ఇస్తాను సారంగా మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేశారు.

ఇదంతా బాగానే ఉంది జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఇతర విభాగాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రతినెల 2000 చొప్పున అందించాలని వారిని బెదిరింపులకు గురి చేస్తున్నట్లుగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. తమకు నాలుగు నెలల నుంచి జీతాలు అందడం లేదని తాము ఎలా అందిస్తామని వారు వేడుకున్నారు. దీంతో




సదరు అధికారిని వారిపై అగ్గిమీద గుగ్గిలం గా మారి అడ్మినిస్ట్రేటర్లతో పెట్టుకుంటే మీకు పుట్టగతులు ఉండవని బెదిరించినట్లుగా వారు వాపోతున్నారు. మిల్క్ బ్యాంక్ లో పాలు అందించిన తల్లులకు బలవర్ధక ఆహారాన్ని అందించేందుకు మీలాంటివారు డబ్బులు అందించకపోతే నీకు ఆసుపత్రిలో చోటు ఎలా దక్కుతుందని వారిని బెదిరిస్తున్నట్లుగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సదరు అధికారిని వ్యవహరిస్తున్న తీరు తీవ్ర దుమారం రేపుతోంది.. గతంలోనూ వైద్యురాలిపై ఆమె నోరు పారేసుకుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడే హక్కు ఎవరిచ్చారు అంటూ ప్రశ్నిస్తున్నారు. కిందిస్థాయి ఉద్యోగులతో భారీ మొత్తంలో అవినీతి అకమాలకు పాల్పడి ఇలాంటి చర్యలకు దిగుతున్నారని విమర్శిస్తున్నారు. ఇలాంటి దౌర్భాగ్యమైన విధానాలకు స్వస్తి పలకాలని కోరుతున్నారు. మిల్క్ బ్యాంక్ ద్వారా ఏదో చేశామని సొమ్ము ఒకరిది సోకు ఒకరిదిగా మారింది అంటూ తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.



## అట్టహాసంగా ఏపీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ జన్మదిన వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మల్లె ఈశ్వర్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో నాయకులు, పుర ప్రముఖులు, కుల బంధువులు కలిసి చైర్మన్ మల్లే ఈశ్వర్‌తో కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించారు. అనంతరం శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం గుర్తించి వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ పదవిని మల్లె ఈశ్వర్‌కు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే వడ్డెర్లకు కళ్యాణ మండపాలు, వడ్డెర కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్ వారి సమస్యల గురించి కూడా చర్చించారు. అదేవిధంగా వడ్డెర సమాజానికి విద్య, ఉపాధి, గృహ నిర్మాణం, వృత్తి అభివృద్ధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిమెంట్ పోలన్న, వడ్డే వెంకట్, దళవాయి వెంకటనారాయణ, కూచి హరి, వడ్డే చంద్ర, దలవాయి పెద్ద మారెప్ప, వడ్డే లక్ష్మన్న, వడ్డే అంజి, వడ్డే శ్రీనాథ్, వడ్డే వెంకటరాముడు, వడ్డే అంజి, ఉంగరాల శీన, సంజీవ రాయుడు, చిన్న రమణ, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిపిపికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం





## మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మొదలైందని మేయర్ మహమ్మద్ వసీం హెచ్చరించారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకు వచ్చిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా నగరంలోని 16వ డివిజన్ పరిధిలో స్థానిక నేతలతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి కృషి ఫలితంగా రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు వస్తే వాటిని పేద మరియు నైపుణ్యం కలిగిన విద్యార్థులకు అందకుండా పేదలకు ప్రభుత్వ హాస్పిటల్ లను దూరం చేయాలన్న కుట్రతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పిపిపి విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు..ప్రభుత్వ నిర్ణయం మార్చుకుంటే ప్రజా ఉద్యమంగా మార్చి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని హెచ్చరించారు,కార్యక్రమంలో నాయకులు శుకేశ్, మారతమ్మ, జీలాన్ , జాఫర్, మున్నా, జ్యోతి, పల్లవి, మహేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డంతా గుంతలమయం..

## ప్రయాణం చేయాలంటే ప్రాణాలు గుప్పిట్లోఉండాల్సిందే...

**నార్పల మేజర్ న్యూస్ :**

నార్పల నుండి నాయనపల్లికి, బత్తలపల్లి పోవు రహదారిలో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణాలు సాగించాలని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారిలో ప్రయాణం చేయాలంటేనే ఏ క్షణం ఏమి జరుగుతుందో ఏమో అని వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గత కొద్ది నెలలు అవుతున్నా ఈ రోడ్డు గుంతలతో నిండి ఉన్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం చాలా విచారకరమని, ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోకపోగా గర్భవతులు, వృద్ధులు ఈ గుంతల రోడ్డు మీద ప్రయాణాలు చేయాలంటేనే భయమేస్తుందని, కనీసం ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేపించి వాహనదారులు మరియు ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని వాహనదారులు కోరుతున్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జగదీష్

## - పరామర్శించిన మంత్రి సత్య కుమార్

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణానికి చెందిన కూటమి నాయకులు చెన్నంశెట్టి జగదీష్, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, సత్య కుమార్ యాదవ్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. గాయపడిన జగదీష్ ను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ పరామర్శకు రావడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి మాట్లాడుతూ ౦ ప్రజలు



కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ప్రోత్సహించడం, ధైర్యం చెప్పడం నా బాధ్యతగా భావిస్తాను. జగదీష్, త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, అని తెలిపారు. పరామర్శ సమయంలో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోలార్ ప్రాజెక్ట్ కొరకు అద్దెకు భూములు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం కర్తనపర్తి, కొత్తపల్లి, గూళ్ళెంవాళ్ళు, చెన్నేపల్లి గ్రామాలలో  స్త్రీ శక్తీ ఇంటిగ్రేటెడ్ సోలార్ అగ్రి కల్చర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కొరకు రైతులతో సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి ఇంటిగ్రేటెడ్ సోలార్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ చెరకు అనిల్ దయాకర్ మాట్లాడుతూ ఈ వెనుకబడిన ప్రాంతంలో అభివృద్ధి కొరకు రైతులు భూములు అద్దెకు 5600 ఎకరాలు ఇవ్వడానికి సముకుత చూపిన రైతులందరినీ అభినందించారు. రైతులతో సమావేశంలో రైతుకు కలుగు ప్రయోజనాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఎకరాకు 33,000 సంవత్సరముకు అద్దె, అద్దెలో ప్రతి సంవత్సరం 10% పెరుగుదల ఉంటుంది.  సోలార్ ప్రాజెక్టు కొరకు ఎవరైతే భూములు అద్దెకు ఇచ్చిన వారే కుటుంబంలో ఒక రేషన్ కార్డుకు ఒక ఉద్యోగం వారి యొక్క విద్యా అర్హతను బట్టి నెలకు 20,000 నుండి 50000 వరకు ఉద్యోగం కల్పిస్తామని అన్నారు. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు వస్తే బ్యాంకు తరహాలో కంపెనీ రుణ సహాయం చేస్తుంది అని అన్నారు. ఈ సోలార్ ప్రాజెక్టులో వచ్చే లాభాలలో 90% విద్య వైద్యం మౌలిక సదుపాయాలు కొరకు ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండి చెరుకు అనిల్ దయాకర్, కంపెనీ డైరెక్టర్ జయంత్ జెట్టి, రామచంద్ర, రీజనల్ డైరెక్టర్ సూర్యం తెలంగాణ డైరెక్టర్ బాబన్న, రైతులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ళపై పోలీసుల దాడులు



శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామ పొలాలలో పేకాట ఆడుతున్నారన్న శెట్టూరు పోలీస్ స్టేషన్ ఎస్సైకి రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి రైడ్ చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఏడు మంది వ్యక్తులను మరియు 9800 రూపాయలు మరియు నాలుగు మోటర్ సైకిల్ లను వారి వద్ద నుండి స్వాధీన పరచుకోవడమైనది.